తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

ఆదివారం జనవరి 4, 2026 | సంపుటి :03 | సంచిక :184 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత

**స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**అపలు అభివృద్ధ ఇపనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన**



కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పేజీ 2లో ▶





# నీళ్లపై సభలో సిరయస్‌గా చర్చ

**లాబీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పచార్లు**
**సభ్యుల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్**

తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 2లో

## కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

**సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్ సభకు వచ్చి సలహాలు ఇవ్వాల్సిన కెసిఆర్ ఎక్కడ పార్టీ కార్యాలయాల్లో కాదు..సభకు వచ్చి మాట్లాడాలి శాసనసభలో 'నీళ్ల-నిజాలు'పై జరిగిన చర్చలో సిఎం రేవంత్** 2లో

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

**ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం**



2లో

## విజయ్, రాహుల్‌గాంధీ మిత్రులే:

**కాంగ్రెస్‌తో పొత్తుపై టీవీకే సంకేతాలు**



2లో

## 'పాలమూరు' మోటార్‌ను కేసీఆర్ ఆన్ చేసిన తెల్లారే.. ఆఫ్ చేశారు: ఉత్తమ్



పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 2లో





# మూడో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం



గుంటూరు: మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో ప్రారంభమయ్యాయి. అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చన నడుమ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, విశ్వయోగి విశ్వంజీ, ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన రామోజీరావు హస్తకళల ప్రాంగణంలో తెలుగు భాష ప్రాచీనత్వాన్ని ప్రస్ఫుటించేలా పురాతన సాహిత్యం, ప్రాచీన నాణేలు, తెలుగు సంప్రదాయ వంటకాలు సందడి చేయనున్నాయి. పేజీ 2లో

## 'ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలో మరోలా'.. కాంగ్రెస్ 'పీపీటీ'లపై ప్రశాంత్‌రెడ్డి విమర్శలు



హైదరాబాద్: గతంలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో పీపీటీ ఇస్తే కాంగ్రెస్ నేతలు రాలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పీపీటీ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు అప్పుడు లేఖలు రాశారని గుర్తుచేశారు. ఆ లేఖలో ఉత్తమ్, భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని పేర్కొన్నారు. ఇప్పుడేమో మంత్రి ఉత్తమ్ పీపీటీ ప్రజెంటేషన్ ఇస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌కు పీపీటీ అవకాశం ఇవ్వాలని కోరితే బీఏసీలో తిరస్కరించారన్నారు. మంత్రి ఉత్తమ్ పీపీటీ ఇస్తే.. తమకూ అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేజీ 2లో

## ఎమ్మెల్యే కూనంనేని బేషరతుగా క్షమాపణలు చెప్పాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



2లో

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

**దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా మూలాలు ఇక్కడే**
**కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. పేజీ 2లో

## తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు: జస్టిస్ పి.శ్రీనరసింహ



**మనిషికి పుట్టుకతోనే మాతృబంధంతో పాటు భాషాబంధం కూడా ఏర్పడుతుందని, తెలుగు భాష మనందరినీ బంధువులుగా కలిపిందని ఆయన పేర్కొన్నారు. తెలుగు భాష వల్ల మనకు ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని గుర్తు చేశారు. అధికారిక వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగును ఉపయోగించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలని సూచించడం చాలా కీలకమైన ప్రతిపాదన.** 2లో

## అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

**రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి**




అనంతపురం,జనవరి3 : అతివేగం ఇద్దరిని బలిగొంది. మడకశిర మండలంలోని అగ్రంపల్లి సమీపాన గురువారం అర్ధరాత్రి ఎన్‌హెచ్ 544 ఈ జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో అతివేగంతో ఢీకొట్టడంతో డ్రైవర్లు మహమ్మద్ రఫిక్ (32), పేజీ 2లో

## ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు: కేటీఆర్



హైదరాబాద్: హామీలను అమలు చేయాలన్న డిమాండ్‌తో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో డ్రైవర్ల ఐకాస నేతలు, వేలాది మంది ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) మండిపడ్డారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను, ఆటో యూనియన్ల నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తోందని ఆరోపించారు. పేజీ 2లో

తెలుగు-వెలుగు

ఆదివారం జనవరి 4, 2026

# నీళ్లపై సభలో సిరియస్‌గా చర్చ

మొదటి పేజీ తరువాయి

సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగు తున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.

## కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

మొదటి పేజీ తరువాయి



కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయంలో మాట్లాడాల్సిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేల సభకు గైర్హాజరు కావడం దారుణమని సిఎం అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న మాజీ సీఎం సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. కేసీఆర్.. నదీ జలాల గురించి మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు చెప్తారనుకున్నా. సభల్లో మాట్లాడిన దానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం. గతంలో భారత రాష్ట్ర సమితి నేతలు అవమానించినా.. కాంగ్రెస్ నేతలు సభకు
వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే .. అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత కేసీఆర్. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది. అందుకే కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చ చేపట్టాం. కానీ, ఆయన మాత్రం సభకు రాలేదు. చట్టసభలంటే వారికి చిన్న చూపు' అని సీఎం అన్నారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తాము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

## ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

వేలాది మంది ఆటో డ్రైవర్లను రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం దుర్మార్గమైన చర్యగా విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రశ్నిస్తే, నిర్బంధాలు, అరెస్టులతో గొంతు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ఆటో యూనియన్ల నేతలు, ఆటో అన్నలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఇవాళ అసెంబ్లీలో ప్రభుత్వం చేయాలన్నారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కొనసాగకుండా ఉండాలంటే.. వారికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిందేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే కూనంనేని బేషరతుగా క్షమాపణలు చెప్పాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కూనంనేని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కిషన్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా డిమాండ్ చేశారు. రాజకీయాల్లో హుందాతనం అవసరమన్న కేంద్రమంత్రి.. ప్రధానమంత్రిపై వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్ దీనిపై జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కోరారు.

# 'పాలమూరు' మోటార్‌ను కేసీఆర్ ఆన్ చేసిన తెల్లారే.. ఆఫ్ చేశారు: ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. "కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చింది" అని ఉత్తమ్ వివరించారు.ఏపీ తరలిస్తుంటే చూస్తూ కూర్చున్నారు.."ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చూస్తూ కూర్చుంది. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉంది" అని ఉత్తమ్ తెలిపారు.

## అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

రఘురామ్(19) దుర్మరణం చెందారు. రెండువాహనాలు నుజ్జయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మడకశిర పట్టణంలోని వడ్రపాళ్యం ప్రాంతానికి చెందిన రఘురామ్ బొలెరో వాహనంలో గుడిబండ సంత నుంచి హిందూపురానికి పశువులను తీసుకెళ్లాడు.
అక్కడ దించేసి తిరుగు ప్రయాణమయ్యాడు. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన మహమ్మద్ రఫిక్ వ్యాన్‌లో పెనుకొండ సమీపంలోని కియ పరిశ్రమకు సంబంధించిన సామగ్రిని పుణెకి తీసుకెళ్లాడు. అక్కడ దించేసి కియకి తిరుగి వస్తున్నాడు. అగ్రంపల్లి వద్ద జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో వాహనం అతివేగంతో ఎదురుగా వెళ్లి ఢీకొంది. ఇరు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందారు. బొలెరో వాహనంలోని భువనేశ్వర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. రఘురామ్ తండ్రి శివానంద్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రఘురామ్‌కు వివాహం కాలేదు. మహమ్మద్ రఫిక్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

మొదటి పేజీ తరువాయి

ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్ఛాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.

## 'ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలో మరోలా'.. కాంగ్రెస్ 'పీపీటీ'లపై ప్రశాంత్‌రెడ్డి విమర్శలు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అనైతిక విధానాలు: హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం అనైతిక విధానాలు అవలంబిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సంప్రదాయాలు అంటూ నీతులు చెప్పిన కాంగ్రెస్ నేతలు.. అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని తుంగలో తొక్కారని విమర్శించారు. "అసెంబ్లీలో ప్రజెంటేషన్ ఇస్తే సభకు హాజరుకాబోమని గతంలో ఉత్తమ్ చెప్పారు. ఆడియో, విజువల్ ప్రజెంటేషన్ ఇవ్వడం సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. ఇప్పుడేమో ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధపడ్డారు" అని అన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

## విజయ్, రాహుల్‌గాంధీ మిత్రులే:

మొదటి పేజీ తరువాయి

రానున్న శాసనసభ ఎన్నిక (ఖుఎఅశ్రీ చీఖఎబ ఖంంవఎఎశ్రీఎ వశ్రీవష్ఔశీఅం)ల్లో టీవీకే-కాంగ్రెస్ కూటమి ఏర్పాటుకు కసరత్తులు జరుగుతున్నాయని, ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేతలతో టీవీకే అధ్యక్షుడు విజయ్ చర్చిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి అన్నాడీఎంకే, భాజపా వంటి అగ్రపార్టీలు సైతం బహిరంగంగానే పిలుపునిస్తున్నప్పటికీ కాంగ్రెస్‌తో కూటమి ఏర్పాటుకే విజయ్ (ఎఅయిఖఎ) మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టీవీకే జాతీయ ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో పొత్తుకు సంకేతాలు ఇచ్చారు. లౌకికవాదం, మతతత్వానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో టీవీకే, కాంగ్రెస్ పార్టీ విధానాలు ఒకే విధంగా ఉంటాయని ఆయన అన్నారు. ఆ కోణంలో చూస్తే తాము సహజ భాగస్వాములమని.. విజయ్, రాహుల్ గాంధీ కూడా మంచి మిత్రులని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, టీవీకే పొత్తుకు చాలా అవకాశాలు ఉన్నప్పటికీ.. ఇరువర్గాలు కొన్ని విషయాలపై చర్చించాల్సిన అవసరం ఉందని ఫెలిక్స్ అన్నారు. ఈ ప్రతిష్టంభనకు తమిళనాడు కాంగ్రెస్ యూనిట్ కారణమని పేర్కొన్నారు. ఇక్కడి నేతలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం టీవీకేతో జట్టు కట్టడానికి వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. ఇరుపార్టీలు పొత్తును ఏర్పాటు చేసుకోవడం వల్ల మైనారిటీ, భాజపా వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా కాపాడుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే పొత్తుపై అధికారిక ప్రకటన ఎప్పుడు ఉంటుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.

## మూడో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం ఏర్పాటు చేసిన ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరు కానున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్.మానవేంద్రనాథ్‌రాయ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విశ్వహిందీ పరిషత్తు సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొననున్నారు.తెలుగు మాకు మమకార భాషఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మహాసభలకు అధ్యక్షత వహించి మాట్లాడారు. "తెలుగు భాష ప్రభుత్వానికి అధికార భాష, మాకు మాత్రం మమకార భాష. ఆంధ్ర సారస్వత పరిషత్తు తరఫున మూడోసారి ప్రపంచ మహాసభలు నిర్వహిస్తున్నాం. రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రాచీన భాష తెలుగు. నన్నయ్య, తిక్కన, ఎర్రన వంటి వారు తెలుగు భాషకు పట్టం కట్టారు. ఎన్టీఆర్, రామోజీరావు తెలుగుకు గుర్తింపు తెచ్చిన వారిలో ప్రముఖులు" అని కొనియాడారు

## తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు: జస్టిస్ పి.శ్రీనరసింహ

మొదటి పేజీ తరువాయి

మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో అట్టహాసంగా కొనసాగుతున్నాయి. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగించారు. "ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. మనిషికి పుట్టుకతోనే మాతృబంధం, భాషాబంధం ఏర్పడతాయి. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది. మనందరం భాష వల్ల బంధువులం. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు ఉంది. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి. జిల్లాస్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి. " అని ఆకాంక్షించారు.

ప్రముఖులంతా మాతృభాషలోనే చదివారు: లక్ష్మీనారాయణ

"ఐదో తరగతి వరకు మాతృభాషలోనే చదవాలని జాతీయ విద్యా విధానం చెబుతోంది. నాకు తెలుగు బాగా వచ్చు కాబట్టే ఐదు భాషాలు నేర్చుకున్నా. ప్రపంచంలో వివిధ రంగాల ప్రముఖులు వారి మాతృభాషలో చదువుకున్నారు. ఇంగ్లీష్ వల్లే ఉద్యోగాలు రావు. విషయ పరిజ్ఞానం ఉంటే వస్తాయి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై దృష్టి పెట్టాలి" అని పూర్వ జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు.

## కొండగట్టు అంజన్న ..నా ప్రాణదాత

మొదటి పేజీ తరువాయి

రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది' అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రామవరం):**
నిరుపేద కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా అండగా నిలవడానికి తోడ్పడుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి మండలం రామవరంలో అనపర్తి నియోజకవర్గానికి చెందిన ఇద్దరికి వైద్య సహాయ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.5 లక్షల 85 వేల 935 విలువ చేసే చెక్కులు ఎమ్మెల్యే నల్లమిల్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే అభినందన

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రామవరం/కుతుకులూరు):**



అనపర్తి మండలం కుతుకులూరు టిఎస్ఆర్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ నుండి ఏపీ జిల్లా కోర్టు ఫలితాల్లో నలుగురు అభ్యర్థులు ఏడు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఓకే నోటిఫికేషన్ లో ఏడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సంస్థగా టిఎస్ఆర్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ నిలిచింది. ఈ సందర్భంగా అనపర్తి మండలం రామవరం లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉద్యోగాలు సాధించిన ద్వారంపూడి దుర్గా వెంకటేశ్వర రెడ్డి, కర్రి సౌమ్య శ్రీ, తాడి మణికంఠ అజయ్ సాగర్ రెడ్డి, సబ్బెళ్ళ అనసూయ ను సత్కరించి అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి అద్భుత విజయాలు సాధించడం అభినందనీయమని వీరిని ఆదర్శంగా తీసుకుని పరిసర ప్రాంతాల అభ్యర్థులు విజయం సాధించాలని, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, కర్రి చిన్నారెడ్డి,మండ అబ్బాయి రెడ్డి, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి, టి ఎస్ ఆర్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత డాక్టర్ తేతల సుబ్బిరెడ్డి తదితరులు ఉన్నారు.

## సుపరిపాలన అందించే దిశగా అడుగులు: ఎమ్మెల్యే నల్లమిల్లి




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/ఊలపల్లి):**
గత ప్రభుత్వానికి భిన్నంగా సంక్షేమం,అభివృద్ధి మేళవించి సుపరిపాలన అందించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం బిక్కవోలు మండలం ఊలపల్లి లో రూ. 26.70 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ,ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, జనసేన పార్టీ అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త రావాడ నాగు, ఇంకా పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రానికి ఎంతో విశిష్టత ఉంది. శివుని జన్మ నక్షత్రంగా ఆరుద్ర నక్షత్రం పరిగణించబడుతుంది. ఆరుద్ర నక్షత్రం శివుడి రుద్ర రూపం, వినాశన, పునరుత్పత్తి శక్తులకు,భావోద్వేగ తీవ్రత, పరివర్తనకు ప్రతీక. శ్రీ మహావిష్ణువు కు వైకుంఠ ఏకాదశి ఎంత విశిష్టమైనదో శివుడికి శివ ముక్కోటి కూడా అంతే విశిష్టమైనది. శివ ముక్కోటి సందర్భంగా శివ దర్శనం చేసుకుంటే కోటి సోమవారాల పుణ్యఫలాన్ని ఇస్తుందని భక్తుల నమ్మకం. కాగా నేడు(శనివారం) శివ ముక్కోటి (ఆరుద్రోత్సవం) సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు అనపర్తి పాత ఊరిలో గల శివాలయం, విష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. శ్రీ సర్వ కామదాంబ ఉమా రామలింగేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామిని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు, ఎంపిటిసి కొండేటి భీమేష్, పార్టీ మండల సేవాదళ్ విభాగం కార్యదర్శి మల్లిడి సునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వనపర్తి జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**– ఎమ్మెల్యే, వనపర్తి ప్రథమ పౌరుడు తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా...**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా క్యాలెండర్ ను ఉమ్మడి పాలమూరు ఐక్య వేదికగా ఆధ్వర్యంలో ఆవిష్కరణ.

హైద్రాబాద్ లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ లో ఉమ్మడి మహబూబ్నగర్ ఐక్యవేదిక... ప్రజా సంఘాలు,... ఉద్యోగ సంఘాలు... సంయుక్తంగా వనపర్తి జిల్లా ముఖచిత్రం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే, వనపర్తి ప్రథమ పౌరుడు తూడి



మేఘారెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వనపర్తి జిల్లా ముఖచిత్ర క్యాలెండర్ అద్భుతమైన రీతిలో ప్రింట్ చేయిస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ను సావిత్రిబాయి పూలే జయంతి రోజున ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టినకు అభినందించారు. ఇక నుండి ఉమ్మడి ఎం.వి. ఎస్ ఆర్. చరిత్ర పై క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. తదనంతరం డా" సతీష్ యాదవ్ ను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో.. అధ్యక్షత వహించిన సతీష్ యాదవ్, ముఖ్య అతిథులు ఎంబీఎస్ ఆర్ మాజీ రిజిస్టర్ మల్లారెడ్డి, ఎస్ ఎంఆర్ వినయ్, ఐలాండ్స్ అధ్యక్షులు నర్సిరెడ్డి, మాధవరం గోపాల్ కడుకుంట్ల కురుమయ్య, వంగూరు సందీప్ రెడ్డి.కోటయ్య, అనిల్, దశరథ్ నాయక్,విశిష్ట అతిథులు విశ్వనాథం,మాజీ ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి, కాంట్రాక్టర్ జగత్ పల్లి రమేష్ యాదవ్,చంద్రయ్య, కరుణా ఆర్ట్స్ నాగేంద్రం,నిరంజన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శప్రాయులు వివేకానంద పురస్కారాలకు ఎంపిక: ఎం దుర్గాప్రసాద్

**– పురస్కార గ్రహీతల్లో రాజకీయ, ఆధ్యాత్మిక,సామాజిక సేవా రంగ ప్రముఖులు**

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని వివిధ రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న ఆదర్శప్రాయులను స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. శుక్రవారం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది అందించే



స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం-2026 కు బిజెపి సీనియర్ నాయకులు, హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆంధ్ర శబరిమల ద్వారపూడి అయ్యప్ప స్వామి దేవస్థానం వ్యవస్థాపకులు ఎస్ ఎల్ కనకరాజ్ గురు స్వామి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ వై డి రామారావు ఎంపికైనట్లు చెప్పారు. స్వామి వివేకానంద ఎక్స్ లెన్స్ అవార్డు -2026 కు శాక్తేయ సంప్రదాయకులు అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామీజీ మహారాజ్ ను ఎంపిక చేసినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు. ఈనెల 22 న అనపర్తి మండలం దుప్పలపూడి ఆర్ వి ఆర్ కన్వెన్షన్ లో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానంద జీ మహారాజ్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా పురస్కార గ్రహీతలకు రూ.25 వేల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపకతో సత్కరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారత సామాజిక సమరసత కళా విభాగం సంయోజకులు అప్పల ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని రామకృష్ణ మిషన్ సభ్యులు దుర్గాప్రసాద్ తెలిపారు.

## తెలంగాణ భవన్ లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్లో మాజీ మంత్రి హరీష్ రావు,కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు స్త్రీ హక్కుల కోసం పోరాడిన గొప్ప పోరాట యోధురాలు సావిత్రిబాయి పూలే చరిత్రను నేటి తరానికి తెలియచేయాలని ఆ మహనీయురాలికి నివాళులర్పిస్తున్నట్టు తెలిపారు.

## స్త్రీ విద్య, సమానాత్వానికి దారి చూపిన మహనీయురాలు జ్యోతిరావు పూలే...

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్త్రీ విద్యకు దీపం వెలిగించి సమానత్వానికి బాటలు వేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ సమాజంలో అణచివేతకు గురైన వర్గాలకు విద్యే ఆయుధమని నిరూపించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. ఆమె



చూపిన ధైర్యం, దృఢసంకల్పం, సేవా భావం నేటి తరానికి మార్గదర్శకం అని కొనియాడారు. విద్యతోనే విముక్తి, సమానత్వంతోనే అభివృద్ధి అన్న ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగిద్దాం అని సూచనలు చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహాత్మురాలికి శతకోటి వందనాలు తెలుపుతున్నట్లు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు.

## టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు

**తెలుగు వెలుగు,హైదరాబాద్, జనవరి 03:**
టీ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క ను నూతన శనివారం అంబర్ పేట కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి



అభినందించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీకాంత్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు "సత్తి దంపతుల" అభినందనలు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
గ్రామీణ ప్రాంతంలో ఉంటూ ప్రభుత్వ ఉద్యోగం సాధించడం కష్టంగా భావించే పరిస్థితుల్లోనూ ఈ స్థాయిలో విజయం సాధించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ జిల్లా కోర్టు ఫలితాల్లో కుతుకులూరు కు చెందిన టి ఎస్ ఆర్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ సంస్థలో శిక్షణ పొందిన నలుగురు అభ్యర్థులు ఏడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులను ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన ద్వారంపూడి దుర్గా వెంకటేశ్వర రెడ్డి, కర్రి సౌమ్య శ్రీ, తాడి మణికంఠ అజయ్ సాగర్ రెడ్డి, సబ్బెళ్ళ అనసూయ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందించిన కోచింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వహకులను మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి, ఇనిస్టిట్యూట్ అధినేత డాక్టర్ తేతల సుబ్బిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బి.ఆర్.ఎస్ హయాంలో ఆనాటి స్టడీ టూర్ ఖర్చులు ప్రజా ధనం వృధా కాదా....

**– కూకట్పల్లి ఎమ్మెల్యేను సూటిగా ప్రశ్నించిన ఎం. యుగంధర్ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి స్టడీ టూర్ ఖర్చులు ప్రజా ధనం వృధా కాదా, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అంతా తెలిసే మాట్లాడుతున్నాడా, అవగాహన లేక మాట్లాడుతున్నాడా అంటూ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చెప్పిన మాటలు కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలు ఏవిధంగా అర్థం చేసుకోవాలో ఆయనకి తెలియాలన్నారు.



బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్టడీ టూర్ పేరుతో కార్పొరేటర్లు కోట్లాది రూపాయలు చేసిన ఖర్చు ఆనాడు ప్రజా ధనం వృధా ఖర్చుగా అనిపించలేదు గానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కార్పొరేటర్లు స్టడీ టూర్ కి వెళితే ప్రజా ధనం వృథాగా ఖర్చు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తీవ్రంగా విమర్శించారు.

## ఏపీ ఉప ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన కూకట్పల్లి జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు అంజన్న ఆలయంలో టీటీడీ కేటాయించిన రూ.35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాల శంకుస్థాపనకు



విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రికి హెలిప్యాడ్ వద్ద కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టూడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్, తెలంగాణ కు చెందిన పలువురు జనసేన నాయకులు స్వాగతం పలికారు.

# మైనింగ్ మాపియాతో అధికార యంత్రాంగం రహస్య ఒప్పందం

**- భూమాత గుండెల్లో భులడోజర్ గుణపాలు**
**- ఆడలేతుతున్న పల్లెటూరు ప్రజలు**
**- పట్టాభూమిని చూపి పర్మిషన్ దృవపత్రం**
**- 100 ఎకరాలు ప్రభుత్వ భూమిని తవ్వి అక్రమ వ్యాపారం**
**- మైనింగ్ అధికారుల తో సుద్దవ్యాపారుల ములాకత్**
**- 1000 కోట్ల కుభకోణం**
**- కలెక్టర్ సాబ్ మైనింగ్ గుంతలను తొంగి చూడు**

**తెలుగు వెలుగు వికారాబాద్ ప్రతినిధి,జనవరి 03:**
పంచభూతాలు... ప్రాణకోటి జీవరాసులకు ఆధారమణి ప్రతి నాయకుడు, అధికారులు వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పి సామాన్యులను మెప్పిస్తారు. పంచభూతాల్లో ప్రధానమైన ఒకటి భూమి... పెరుగుతున్న జనాభాకు, మనిషి మనుగడకు అవసరాల కోసం సహజసిద్ధంగా లభించే వనరులు భూమినుండే వాడుకుంటాము కానీ అధికం అమృతం విషం అని అందరికి తెలిసికూడాను అదే తప్పిదం చేసి ప్రళయానికి దారులు తెరిచిన సంఘటన వికారాబాద్ జిల్లాలో ని పలుప్రాతల్లో అక్రమంగా యదేచ్ఛగా కొనసాగుతున్న వివరాలు ఇలా ఉన్నాయి. అక్రమ సుద్ద వ్యాపారాలు ప్రభుత్వ యంత్రాంగంతో రహస్య ఒప్పందం కుదుర్చు







కున్నందుకే ప్రభుత్వ 100 ఎకరాలు భూమిని తవ్వి అమ్ముకుని సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు వెలువెత్తు తున్నాయి. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న ఈ శాఖలో పెద్దమొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. ఒక దారూరు మండలం లోనే ఇంత పెద్ద చీకటి దందా జరిగితే ఇక జిల్లా పరిధిలో నాపరతి, సుద్ద, ఎర్రమట్టి, నల్ల రాళ్ల కంకర, ఇసుక దంధాల్లో ఎన్ని అక్రమాలు జరిగి ఉంటాయో నని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దారూరు మండల్ రెవెన్యూ అధికారుల అండదండలతో ఇష్ట రాజ్యాంగ అక్రమ మైనింగ్ జరుగుతుందని. మండల పరిధిలో తరిగోపుల గ్రామపంచాయతీ పరిధిలో 384, సర్వే నెంబర్ తో పాటు మరి కొన్ని సర్వే నంబర్లకు గ్రామ పరిధిలో సుమారు 20 ఎకరాల భూమికి పర్మిషన్లు నామమాత్రంగా తీసుకొని కొన్ని నెలల క్రితం తరిగోపుల గ్రామ రెవెన్యూ పరిధిలో మైనింగ్ ప్రారంభించారు. ప్రభుత్వ భూమి లావణి పట్టా భూములకి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కానీ మైనింగ్ అధికారులు డబ్బుకు ఆశపడి పర్మిషన్ ఇవ్వడంతో ధరూర్ మండల రెవెన్యూ అధికారులు ప్రజా అభిప్రాయ సేకరణ చేయకుండా ప్రభుత్వ భూములకి మైనింగ్ చేసేందుకు ఓరల్ పర్మిషన్ ఇచ్చేశారు. కోట్ల విలువచేసే శుద్ధ గనులకి అక్రమ మైనింగ్ చేసే మైనింగ్ మాఫియా తో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయాని కి అధికారులు ఇలా గండి కొట్టారు. ఆయా గ్రామాలకు చెందిన యువకులు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు.
20 ఎకరాలకి మైనింగ్ పేరుతో నామమాత్రంగా అనుమతులు
దారూర్ మండల్ తరిగొపల గ్రామంలో సర్వే నెంబర్ 384 నామమాత్రంగా అనుమతులు పొంది పక్కన ఉన్న 100 ఎకరాలకు పైగా వేరే భూములలో





మైనింగ్ ప్రారంభించినట్టు తెలుసింది. రాత్రి వేళల్లో మైనింగ్ తవ్వకాలు జరుగుతున్న సమయంలో డ్రిల్లింగ్, జేసిబి, ఇటాచ్ యంత్రాల శబ్దము చేస్తూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నారని, కేరెల్లి, కొండాపూర్, బాచారం తరిగోపుల, గ్రామ ప్రజలు వాపోతున్నారు. పర్యావరణం పెద్ద మొత్తంలో దెబ్బతిన్నప్పటికీ చుట్టుపక్కల రైతుల పంట పొలాలకి నష్టం వాటిల్లు తున్నప్పటికీ ప్రజాభిప్రాయం సేకరణ చేయకుండానే రెవెన్యూ, మైనింగ్, అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారనేదే కోసమేరుపు..?
మైనింగ్ పర్మిషన్ ఇచ్చేటప్పుడు లక్షల్లో ముదుపులు పుట్టినట్లు ఆ గ్రామాల ప్రజల యువకులు చర్చించుకుంటున్నారు. లక్షల రూపాయలు తీసుకొని ఆక్రమంగా మైనింగ్ చేసేందుకు అనుమతులు ఇచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాలి.
పర్యావరణం దెబ్బతింటుంది
మైనింగ్ అనుమతుల్లో జిల్లా కమిటీ ఉంటుంది. జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ అధికారి, డిఆర్డిఓ,నీటి పారుదల శాఖ, ఫైర్ సేఫ్టీ తో పాటు కొంతమంది అధికారులతో మైనింగ్ జిల్లా అధికారితో ఒక కమిటీ ఉంటుంది. వందల కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ జరుగుతుంటే జిల్లాలో ఉండే ఈ కమిటీ సభ్యుల వాటా ఎంత? ఉంటుందో అని యువత చూటిగా ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో భారీగా ప్రభుత్వంకు ఆదాయ గండి కొడుతున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా, జిల్లా కమిటీ సభ్యులకు లక్షల్లో ముడుపులు ముట్టాయో తెలియాల్సి ఉంది.
కోట్ల రూపాయల డబ్బులు తీసుకొని ఇలా అక్రమాలకు పాల్పడుతున్న వారికి జిల్లాలో అన్ని శాఖల అధికారులు సహకరిస్తున్నారని చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా వికారాబాద్ జిల్లా మైనింగ్ చైర్మన్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ పై ఎలాంటి చర్యలు చెప్పాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...

**- కొత్త వరవడితో ముందుకువెళ్తాం నూతన భవన నిర్మాణం చేపడతాం...**
**- కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అరికెపూడి గాంధీ...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాష్ట్ర కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను హైదరాబాద్ లోని అమీర్పేట రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సివిరావు, అధ్యక్షులు ఆరెకపూడి గాంధీ గార్ల చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కమ్మ సంఘాలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సంఘాలను బలోపేతం చేసే



విధంగా రాష్ట్ర సంఘం ఏల్లవేళల కృషి చేస్తుందని, అందులో భాగంగానే ఈ కొత్త సంవత్సరంలో ఒక కొత్త వరవడితో ముందుకు సాగుతామని, త్వరలోనే నూతన భవన నిర్మాణం కూడా చేపడతామని పేర్కొన్నారు. అది పూర్తి అయితే రాష్ట్ర లోని రూరల్ సంఘాల ద్వారా మనం రాష్ట్ర సంఘం సహాయం చేస్తామని అన్నారు. కొంత మంది కావాలనే సంఘాల విచ్ఛిన్నం కోసం పనిచేస్తూ వారి పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వారి గురించి మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదని హితువు పలికారు. ఈ సమావేశానికి కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వర రావు సంధానకర్త గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ళూరు చంద్రమౌళి , పల్లెంపాటి శివన్నారాయణ, పోలవరపు శ్రీనివాస ప్రసాద్, సంయుక్త కార్యదర్శి పాతూరి వెంకటరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పినపాక ప్రభాకర్ రావు, తాళ్లూరి జీవన్ కుమార్, పొట్లూరి పాండు రంగారావు, కోశాదికారి డాక్టరు పునుకొల్లు నాగభూషణము, కమీటి సభ్యులు చాపరాల శ్రీనివాస దాస్ , కాజా కళ్యాణ చక్రవర్తి, కంకణాల శివాజీ , ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ కమిటీ మెంబర్ సత్యనారాయణ, రాష్ట్రం లోని వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర క్యాలెండర్ తో పాటు భాగ్యనగర కమ్మ సేవా సంఘాల సమన్వయ సమితి, హైదరాబాద్, సమైక్య కమ్మసంఘం, మోతీనగర్, కమ్మ సంఘం, మేడిపల్లి సివి ఆర్ న్యూస్ క్యాలెండర్లు ఆవిష్కరించారు.

# కొత్త సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధినేతలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన గొట్టిముక్కల దేశాల్...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్) నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేంద్ర రెడ్డిని, అలాగే పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవ్ , మేకల మైకిల్ దేశాల్ మిత్ర మండలి సభ్యులతో కలిసి వారికి శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై సానుకూల చర్చలు జరిపారు.

# విద్యార్థుల విశ్వాసం కోల్పోయిన రేవంత్ సర్కార్

**- తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ**

**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 03:**
విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ఆరోపించారు. శనివారం కాచిగూడలో విద్యార్థులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిఏటా 12.80లక్షలకు పైగా విద్యార్థులు స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఈ విద్యాసంవత్సరం కేవలం 7.45 లక్షల మంది వరకు మాత్రమే స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం స్కాలర్షిప్స్ మంజూరు



చేయకపోవడం, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక భారం పడుతుండటంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు భరోసా కల్పిస్తూ స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి నెలాఖరువరకు అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కడితేనే గ్రేస్ మార్కులు వేస్తాం. హాల్ టికెట్స్ ఇస్తాం, లేనిపక్షంలో సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ వేధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరి వల్ల ఫీజులు కట్టలేక చదువును మధ్యలోనే పేద విద్యార్థులు మానుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్స్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రణీత, స్నేహ, అవంతి, ప్రియాంక, సింధు, వైష్ణవి, గీత, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా భవానిమాత యజ్ఞం

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 3:**
లోకకల్యాణార్థం జహీరాబాద్ పట్టణంలోని హెూతి (కె ) శివారులోని సత్వార్ గుండెరావు జామతోటలో వెలసిన శ్రీ భవాని మాత, మహేశ్వరి మాత ఆలయంలో శనివారం నాడు కుడుంబల్ ఆయి సంకల్పించిన భవాని మాత మహాయజ్ఞం అత్యంత శోభాయమానంగా జరిగింది. పుష్య మాసం శుద్ధ



పౌర్ణమి సందర్భంగా స్థానిక వేదబ్రాహ్మణోత్తములు శ్రీ వేణు భట్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ మహా యజ్ఞం జరిగింది. ఆలయ పూజారి శ్రీమంత్, జగదాంబలతో వేద మంత్ర ఉచ్చారణలతో యజ్ఞ క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాలతో పాటు భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ మహా యజ్ఞ క్రతువులో శివాజీ జాదవ్, స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, అప్పం ప్రభు, దార మధు, ఎన్నం రఘు, బెజగం సత్యనారాయణ, హరిపాల్, లక్ష్మయ్య,నాగరాజ్, సంతోష్, నర్సింహారెడ్డి, తాండూర్ హరి, మెదక్ సుధాకర్, మాణిక్యం, మల్లేష్లతో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్ఛాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.

# మూడోరోజు అసెంబ్లీ ప్రారంభం సమస్యలపై బిజెపి ఎమ్మెల్యే ప్రస్తావన

**చనాక కోరాట నిర్వాసిత సమస్యలపై పాయల శంకర్ వెల్లడి**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు శనివారం ప్రారంభం అయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా బీజేపీ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా నీటిపారుదల ప్రాజెక్టులు, నిర్వాసిత రైతులకు పరిహారం, సాగునీటి సౌకర్యాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు బీజేపీ ఎమ్మెల్యేలు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతుల సమస్యలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సభలో లేవనెత్తారు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములకు లక్షల రూపాయలే పరిహారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. పదేళ్లు అయ్యిందన్నారు. నీళ్లు రాలేదని.. పరిహారం రాలేదని ఆదిలాబాద్ రైతులు పాదయాత్రగా హైదరాబాద్‌కు వచ్చారని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి వెంటనే భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. జైనాథ్‌పూర్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని... ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రిని కలిసినా ÷ళ్లు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రెండు మండలాల్లో సాగునీరు అందుతుందన్నారు. రైతులకు భారీ లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ డిమాండ్ చేశారు. అలాగే ప్రిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణకు రూ.2,000 కోట్లు కేటాయించాలని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు వేల కోట్లు విడుదల చేస్తేనే నిజాంసాగర్ కాలువల ఆధునీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, స్వరాష్ట్రంలోనూ నిజామాబాద్ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ మంత్రి నవ్వుతూనే ఉన్నారని, కానీ సమస్యలపై స్పష్టమైన చర్యలు లేవని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆరోపించారు.

# దత్తాత్రేయుని దర్శించుకున్న భక్తులు

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి:3**
పౌర్ణమి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని రంజొల్ దత్తాత్రేయ స్వామివారిని పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు రంజొల్ ని అయ్యప్ప స్వామిల ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన ప్రసాదం అందించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



తెలుగు-వెలుగు

ఆదివారం జనవరి 4, 2026

# భారతదేశం మొదటి ఉపద్యాయురాలి గురించి తెలుసుకుందాం..తెలియజేద్దాం

**తెలుగు వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 3)**



అమ్మ సావిత్రి బాయి పూలే జయంతి.సంఘ సంస్కర్త తన భార్యకే విద్య నేర్పి పీడిత మహిళా జనానికి చదువు చెప్పించి సమాజాన్ని ఉద్ధరించిన మొట్టమొదటి మహాత్ముడు. బిసి నాయకుడు.జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిభాయి పూలేభారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే సామజిక సంస్కర్త విద్యావేత్త కవయిత్రి. బ్రిటిష్ హయాంలో మహిళలు ఇల్లుదాటి బైటకు రావడం పాపంగా భావించే రోజులలో.వారి హక్కుల గురించి ఎవ్వరు పట్టించుకోనని సమయంలో ఆమె మహిళా విద్య కోసం.సామజిక రుగ్మతల నిర్ములన కోసం విశేషంగా కృషిచేసిన మహారాష్ట్రలోని పేరొందిన సామజిక సంస్కర్తలలో ఒకరుగా గుర్తింపు పొందారు. సామాజిక ఉద్యమాలలో క్రియాశీలంగా పాల్గొంటున్న భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో మహిళల వికాసం కోసం కృషి చేయడమే కాకుండా దేశంలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలికారు. సంపన్న వ్యవసాయ కుటుంభంలో.వెనుకబడిన సామాజిక వర్గంలో మహారాష్ట్రలోని సతారా జిల్లా నాగన్ లో 1931 జనవరి 3న ఆమె జన్మించారు. తొమ్మిదేళ్ల వయస్సులోనే 13 ఏళ్ళ జ్యోతిరావుతో ఆమెకు వివాహం జరిగింది. సనాతన హైందవ గ్రంధాలు అన్నింటిని చదివిన జ్యోతిరావు మానవులు అందరికి విద్య అనే సాధనంను సమకూర్చితే అన్ని సామాజిక అసమానతలు తొలగిపోతాయనే నిర్ణయానికి వచ్చారు. ముఖ్యంగా అంటరానితనం వికృత రూపం ఆయనను కదిలించివేసింది. కనీసం తమ నీడను సహితం వారు తాకరాదని ఆంక్షలు విధించడం.ముఖ్యంగా వయస్సుమళ్ళిన భర్తలు చనిపోతే యవ్వనంలోనే మహిళలు అందమైన దుస్తువులు. ఆభరణాలు ధరించకుండా.జుట్టు కత్తిరించడం వంటి ఆచారాలకు ఆవేదన చెందారు. విధవ మహిళలు కేవలం ఆనందం అందించడం కోసమే అంటూ వారితో నగ్నంగా నృత్యాలు చేయించడంతో దిగ్భ్రాంతి చెందారు. అందుకనే మహిళలు చదువుకొనేటట్లు చేయడమే ఈ సమస్యలకు పరిష్కారం అనే నిర్ణయంకు వచ్చారు. ఈ కృషి తన భార్యతోనే ప్రారంభించాలని దృఢ నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జ్యోతిరావు తండ్రి ఇరుగు.పొరుగు తమ ఇంటిపై దాడి చేస్తారనే భయంతో వారిని ఇంటి నుండి గెంటివేస్తానని బెదిరించాడు. అయితే సావిత్రిబాయి భర్త అడుగుజాడలలో నడవాలని నిర్ణయించుకోంది. ముందుగా నిరక్షరాస్యురాలైన భార్యకు ఇంటిలోనే తానే చదువు చెప్పి.తర్వాత ఆమెను ఉపాధ్యాయ శిక్షణకు పంపారు. మరో మహిళా ఫాతిమా షేక్ తో కలసి ఆమె శిక్షణ పూర్తిచేసుకున్నారు. దానితో 1848లో భార్యాభర్తలు ఇద్దరు కలసి భారత దేశంలో మొదటి బాలికల పాఠశాలను పూణే లోని విశ్రంబాగ్ వాడ వద్ద ప్రారంభించారు. ఈ పాఠశాలలో మొదట్లో కేవలం 9 మంది అన్ని కులాలకు చెందిన బాలికలు మాత్రమే చేరారు. క్రమంగా ఆ సంఖ్య 25కు పెరిగింది. సావిత్రిబాయి ప్రధాన ఉపాధ్యాయురాలిగా పనిచేయగా. ఆమెతో పాటు శిక్షణ పొందిన ఫాతిమా షేక్. జ్యోతిరావు మేనత్త సగుణాబాయి కూడా బోధించేవారు. ఈ సందర్భంగా అనేక వేధింపులు.దూషణలకు సావిత్రిబాయి గురయ్యారు. జ్యోతిరావు పురుగులు పడి చనిపోతారని.సావిత్రిబాయి అకాల మరణం చెందుతారని అంటూ ఆమె వెడుతూ ఉంటె శాపాలు పెడుతూ వచ్చారు. అయినా ఆమె బెదిరిపోలేదు. ధైర్యంగా నిలబడి వారికి సమాధానం చెప్పేది.సోదరులారా.మీ చెల్లెలు చదువు చెప్పడం అనే పవిత్రమైన కార్యాన్ని నేను చేస్తున్నాను. మీరు నాపై వేస్తున్న ఆవు పేడ.రాళ్ళు వంటివి నా సంకల్పాన్ని అడ్డుకేలేవు. పైగా నాకు మరింత స్ఫూర్తి కలిగిస్తాయి. మీరు నాపై పూలు చల్లుతున్నట్లే భావిస్తాను. దేవుడు మిమ్ములను ఆశీర్వదించాలని కోరుకొంటున్నాను.ఆమె ఎప్పుడు పాఠశాలకు రెండు చీరలను తీసుకు వెడుతూ ఉండెడిది. దారిలో చీరపై పేడ వంటివి వేస్తే.పాఠశాలలు వెళ్ళాక మార్చుకొంటూ ఉండెడిది. కానీ, ఒక రోజు పరిస్థితులు శృతిమించి.ఒక బలమైన వ్యక్తి ఆమెను దారిలో అడ్డుకొని మెహర్ల మాంగ్ లకు చదువు చెప్పడం ఆపక పోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించాడు. ఆమెను బలంగా కొట్టి పారిపోయాడు. అక్కడ గుమికూడిన జనం వింతగాచూసిన్నట్లు చూడడమే కానీ ఎవరు ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ వార్త పూణే నగరం అంతా దానవలంగా వ్యాపించింది. అయితే అప్పటి నుండి ఆమెపై దాడులు మాత్రం ఆగిపోయాయి. పూణే లోనే మూడు బాలికల పాఠశాలలను తెరిచారు. భారత స్త్రీవాదానికి మాతృమూర్తిగా ఆమెను భావిస్తారు. కుల.లింగ వివక్షతలకు వ్యతిరేకంగా అలుపు ఎరుగని పోరాటాలు జరిపారు. ధృడ నిశ్చయంతో ఆమె బాలికల కోసం అనేకచోట్ల విద్యాలయాలు నెలకొల్పారు. చివరకు ఆమె కృషిని గుర్తించి బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఆమెను సత్కరించింది. ఆమె ప్రారంభించిన పాఠశాలలు ఎంతగా ఆదరణ పొందాయి అంటే ఒక సమయంలో పుణెలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలుర సంఖ్యా కన్నా ఆమె పాఠశాలలోనే ఎక్కువ మంది చదువుతూ ఉండేవారు. పూలె దంపతులకు పిల్లలు లేరు. ఒక బ్రాహ్మణా యువతీ అవాంఛనీయ గర్భం కారణంగా ఆత్మహత్య చేసుకొనే ప్రయత్నం చేస్తుంటే.ఆమెను కాపాడి.ఆమె పుత్రుడు యశ్వంత్ ను ఈ దంపతులు దత్తత తీసుకున్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా మంగళుల సమ్మెను వీరు నిర్వహించారు. యువ వితంతువులకు క్షవరం చేయడానికి వారిని దుర్వినియోగం చేయడంపై తిరగబడ్డారు. అంటరానితనం దురాగతాన్ని ఎండగడుతూ అన్ని కులాలవారికి నీరిచ్చే తమ సొంత రిజర్వాయర్ ను కూడా వారు ఏర్పాటు చేశారు. 1890 లో జ్యోతిరావు పులే మరణించిన తరువాత సావిత్రిబాయి తన పనిని కొనసాగించారు. ముఖ్యంగా.భర్త స్థాపించిన సత్య షోధక్ సమాజ్ కార్యకలాపాలపై దృష్టి సారించారు. పుణేలో ప్లేగు బ్యాధి ప్రబలిన సమయంలో ఆమె ప్రతి రోజు 2,000 మంది పిల్లలకు ఆహరం అందించేవారు. ఆమె భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాకూండా మొదటి మహిళా కవి కూడా. ఆమె కవ్య ఫులే (1934) బవన్ కాశీ సుబోధ్ రత్నాకర్' (1982) అనే రెండు కవితల పుస్తకాలు వ్రాసారు. నాటి సామాజిక సమస్యలను ప్రతిబింబించే ఈ గ్రంధాలు నేటికీ కూడా స్ఫూర్తిదాయకంగా ఉంటాయి. 1850 లలో సావిత్రిబాయి.జ్యోతిరావ్ ఫులే దంపతులు రెండు విద్యా ట్రస్టులను స్థాపించారు. ఈ రెండు ట్రస్టులు సావిత్రిబాయి ఫులే.తరువాత ఫాతిమా షేక్ నేతృత్వంలో అనేక పాఠశాలలను నెలకొల్పాయి. తన భర్తతో కలిసి.ఆమె వివిధ కులాల పిల్లలకు చదువు చెప్పడం కోసం మొత్తం 18 పాఠశాలలను ప్రారంభించారు. ఈ జంట గర్భిణీ అత్యాచార బాధితుల కోసం బల్హత్య ప్రతిబంధక్ గ్రిహ్ (చైల్డ్-కిల్లింగ్ ప్రొహిబిషన్ హోమ్") అనే సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించింది. సావిత్రిబాయి. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్. 1897 లో నలసోపారా చుట్టుపక్కల ప్రాంతంలో ప్లేగు బారిన పడిన వారికి చికిత్స చేయడానికి ఒక క్లినిక్ ప్రారంభించారు. ఈ క్లినిక్ పూణే శివార్లలో స్థాపించబడింది. పాండురంగ్ బాబాజీ గైక్వాడ్ కుమారుడిని ఈ వ్యాధి బారి నుండి కాపాడే ప్రయత్నంలో సావిత్రిబాయి వీరోచిత మరణం పొందారు. ముండ్వా వెలుపల మహర్ సెటిల్మెంట్లో గేక్వాడ్ కుమారుడు ప్లేగు బారిన పడ్డాడని తెలుసుకున్న సావిత్రిబాయి ఫులే అక్కడకు వెళ్లి.అతనిని ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈ ప్రక్రియలో.సావిత్రిబాయి ఫులే ప్లేగు బారిన పడి 1897 మార్చి 10న రాత్రి 9:00 గంటలకు మరణించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆమె విధవ వివాహాలను ప్రోత్సహించారు. సావిత్రిభాయి స్త్రీవాదానికి ఒక కొత్త నిర్వచనం చెప్పారు. భారతీయ మహిళల వికాసం కోసం బలమైన వరవడి సృష్టించారు అలాంటి త్యాగాలు చేసిన అ మహతల్లిని స్మరించుకుందాం. రేపటి తరానికి తెలియజేద్దాం.

# భక్తుల సౌకర్యార్థం వేలాల ఆలయ అభివృద్ధికి చర్యలు ,





**●పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,**

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 3, 2026:**

భక్తుల సౌకర్యార్థం వేలాల ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం రోజున మంచిర్యాల, జిల్లాలోని జైపూర్ మండలం వేలాల లో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని, మంచిర్యాల జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్‌కు ఏమాత్రం తగ్గని వైద్య సదుపాయాలు





**●హుజూరాబాద్ ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్‌లో బాలిక జననం**

**●ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి డాక్టర్ నారాయణరెడ్డి**

**ఎల్కతుర్తి, జనవరి 03 తెలుగు వెలుగు**

ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామ పంచాయతీ ప్రభుత్వ కార్యదర్శి గబ్బేటి స్వామికీర్తన దంపతులకు హుజూరాబాద్ ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ లో శనివారం ఆరోగ్యవంతమైన బాలిక జన్మించింది. తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ఏమాత్రం తగ్గని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు, నిపుణుల సేవలు, ఆధునిక వైద్య పరికరాలు, శుభ్రతతో కూడిన వాతావరణం, 24 గంటల అత్యవసర సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నాయని వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న అపోహలను వీడి, గర్భిణీలు నిర్భయంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డాక్టర్ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

# హుజురాబాద్ లో ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు.

**తెలుగు వెలుగు న్యూస్ హుజురాబాద్ జనవరి 03**



భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కూడలిలో పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా టీచర్లను శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా పూలే సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సావిత్రీ బాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఎన్నో అవమానాలు, అవరోధాలను దాటుకుని భర్త సహకారంతో మహిళల కోసం విద్యాలయాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, పూలే జయంతి ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, మాజీ పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఇప్పకాయల సాగర్, చిలుకమారి శ్రీనివాస్, సందెల్ల వెంకన్న, ప్రజాసంఘాల నాయకులు మాచర్ల నరేష్, రాజేష్, సందీప్, రాజేందర్, బీమోజు సందానందం,బండారి సదానందం, సొల్లు సునీత, నాగమణి, సమ్మయ్య ముదిరాజ్, మార్తరవీందర్ , ఖాలీద్ హుస్సేన్, గడప రాజు, రవీందర్, వేణుగోపాల్, వేల్పుల రత్నం, ఉపాధ్యాయురాలు దేవిక, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో పూలే జయంతి సంబరాలు





**●ఉపాధ్యాయులకు చీరలతో సన్మానం..**

**మేడ్చల్ మల్కాజిగిరి :03 జనవరి, తెలుగు వెలుగు న్యూస్...**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.పేద, మధ్యతరగతి విద్యార్థులకు నిస్వార్థంగా చదువును బోధిస్తున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను గౌరవించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ఉపాధ్యాయులను చీరలతో సత్కరించారు.ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ, మహిళల హక్కుల కోసం, బాల్య వివాహాలు, సతీసహగమనం, శిరోముండనం, మూఢనమ్మకాల నుండి మహిళలను విముక్తి చేయడానికి జీవితాంతం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల మహిళల చదువు కోసం మొట్టమొదటిగా ఉచిత పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళల శ్రేయస్సుకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తిత్వం ఆమెదని అన్నారు.అలాంటి మహనీయురాలి జయంతి రోజున ప్రభుత్వ పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.బాలికల పాఠశాల ఉపాధ్యాయినీలు మాట్లాడుతూ, నేడు సమాజంలో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి, దేశానికే రాష్ట్రపతిగా ఉన్న ద్రౌపది ముర్ము వంటి మహిళలు ఎదగడానికి కూడా సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలే ప్రేరణగా నిలిచాయని తెలిపారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, శ్రీనివాస్ చారి, జంగాల శ్రీరామ్ యాదవ్, లయన్ హనుమంతరావు, కోలుముల లక్ష్మణరావు, డాక్టర్ సుధాకర్తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# జిలుగుల గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ప్రథమ బహుమతి వరలక్ష్మి గ్రామైక్య సంఘానికి చెందిన పెద్ది రజిని, శ్రీరామోజు జ్యోతి**

**ఎల్కతుర్తి జనవరి 03 తెలుగు వెలుగు**





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం, జిలుగుల గ్రామంలో తొలి మహిళా గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన, ఉపసర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జిలుగుల గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరలక్ష్మి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు ఎం. మంజుల, వివో ఏ. రావుల స్వరూప, మహాలక్ష్మి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కె. విమల, వివో ఏ.టి. స్వప్న, మహిళా సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ నరహరి రవీందర్ రెడ్డి, పిఎస్ హెచ్ఎం జి. సునంద, కె. స్వప్న హాజరై మహిళలను ప్రోత్సహించారు. మహిళలంటేనే అన్ని రంగాల్లో ముందుంటారని ఈ సందర్భంగా తెలిపారు.ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి వరలక్ష్మి గ్రామైక్య సంఘానికి చెందిన పెద్ది రజిని, శ్రీరామోజు జ్యోతిద్వితీయ బహుమతి మహాలక్ష్మి గ్రామైక్య సంఘానికి చెందిన మిరియాల నిర్మల, ఆరేపల్లి రమ్య ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పొగ మంచు

**●ఉదయం కనిపించని హైవే రోడ్లు గ్రామాలు**

**రాబోయే 3 రోజులు ఇదే పరిస్థితి**

**తెలుగు వెలుగు న్యూస్ : జనవరి 3**



పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాలు అన్ని గ్రామాలలో శుక్రవారం , శనివారం ఉదయం సమయాల్లో పొగ మంచు కప్పింది. ఈ కారణంగా జిల్లా వ్యాప్తంగా హైవే రోడ్లలో గ్రామాల్లో ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. శనివారం రోజు ఉదయం కనిష్ట ఉష్ణోగ్రత 14.0 – 17 సి , గరిష్టఉష్ణోగ్రత 27.7 – 29 సి, గాలిలో తేమశాతం 97.0 – 10% గా నమోదైంది. ఈ వాతావరణ పరిస్థితి ఇలానే 3 రోజుల వరకు ఉంటుంది.

# వల్భాపూర్ గ్రామంలో మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు

**●విజేతలకు బహుమతులు అందించిన గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత**

**ఎల్కతుర్తి, జనవరి 03 తెలుగు వెలుగు**

ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత, ఉపసర్పంచ్ అంబాల అనిల్ ఆధ్వర్యంలో మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సర్పంచ్ పొనగంటి శ్వేత చేతుల మీదుగా బహు మతులు అందజేశారు.ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ఐక్యత, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి ఎస్ నవీన్ రెడ్డి, పొనగంటి రత్నాకర్ రావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## చాప్టర్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ కుందా ప్రతిభ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు...

**●భువనగిరి బాలుర కళాశాలలో ఉచిత సమగ్ర మహిళ ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన... డిఎంహెచ్ఓ ఎం మనోహర్**

తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎఫ్ఐసిసిఐ ఎఫ్ ఎల్ వో హైదరాబాద్ చాప్టర్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ కుందా ప్రతిభ ఆధ్వర్యంలో భువనగిరి బాలుర కళాశాల భవనం నందు మహిళల ఆరోగ్యం కొరకు ఉచిత సమగ్ర మహిళ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆరోగ్యాధికారి (డిఎంహెచ్వో ) డాక్టర్ ఎం మనోహర్ విచ్చేసి ప్రారంభించారు ఈ యొక్క శిబిరంలో కంటి పరీక్షలు, ఆర్థోపెడిక్ పరీక్షలు, గైనకాలజీ పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మరియు రుతుశ్రవ పరిశుభ్రత పై అవగాహన కల్పించి అవసరమైన మందులు శానిటరీ ప్యాడ్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. చైర్ పర్సన్ కుందా ప్రతిభ మాట్లాడుతూ మహిళల సాధికారత మంచి ఆరోగ్యంతోనే సాధ్యమవుతుందని నమ్మకంతో ఈ యొక్క ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అంతేకాకుండా మా సంస్థ ద్వారా ఆరోగ్యము మరియు వెల్నెస్, నైపుణ్య అభివృద్ధి, విద్య, నాయకత్వము, మరియు సామాజిక చైతన్యాన్ని కలిగించడం ద్వారా మహిళలు నమ్మకంతో, ఆర్థికంగా, స్వాతంత్రంగా, ఆరోగ్యంతో ఆనందమైన జీవితాలు గడపడానికి కావలసిన అవకాశాలను సృష్టించి వారికి చేయూతనివ్వడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాటిలో భాగంగానే ఈరోజు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అని అన్నారు ఈరోజు నిర్వహించిన ఈ శిబిరానికి డాక్టర్ నవీన నట్చరాజు( ఆప్తమాలజీ), ఇన్చార్జి వీరితోపాటు డాక్టర్ నిఖిల్ ఉన్నవ (ఆర్థోపెడిక్), డాక్టర్ ఆశాలత (గైనకాలజిస్ట్), డాక్టర్ నిరోషా (మెడికల్ ఆఫీసర్), క్లియర్ విజన్ హాస్పిటల్, లార్వాన్ ఫార్మా హాస్పిటల్, భువనగిరి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మరియు మహిళా ఆరోగ్య వికాస్ ఫౌండేషన్ వారితో కలిసి ఎఫ్ఐసిసిఐ ఎఫ్ఎల్ఓ బృంద సభ్యులు అందరి సహకారంతో ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన నిర్వాహకులు అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

**●మహిళ ఉపాధ్యాయులను సత్కరించిన జిలుగుల జెడ్పి హెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపల్**
**●జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ నరహరి రవీందర్ రెడ్డి**



ఎల్కతుర్తి జనవరి 03 తెలుగు వెలుగు

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సావిత్రి పూలే 195వ జయంతి పాఠశాల ప్రిన్సిపాల్ నరహరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సామాజిక విప్లవకారిని, స్త్రీ విద్యకు మార్గదర్శకురాలు అయిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఒక వ్యక్తి మాత్రమే కాదు ఆమె ఒక ఉద్యమమని మహిళలకు విద్య అవసరం లేదన్న అంద విశ్వాసాలు ప్రబలంగా ఉన్న కాలంలో ఎన్నో అవమానాలు, అవరోధాలు, ఎదుర్కొంటూ ఆమె ధైర్యంగా ముందుకు సాగిందని కీర్తించారు. విద్య ఆయుధమని నమ్మి బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించి సమాజంలో సమానత్వానికి బలమైన పునాది వేశారని కొనియాడారు. విద్య లేకుండా విముక్తి లేదు అన్న సందేశాన్ని తన జీవితముతోనే నిరూపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె చూపిన మార్గంలో నడవడం ద్వారా ప్రతి బాలికకు విద్యా ప్రతి మహిళకు గౌరవం ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడమే అని అన్నారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా కె. స్వప్న, పి. హేమాలత, బి. సమత, మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన జిలుగుల జెడ్పి హెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక విద్యతో సమాజాభివృద్ధి ,

**●విద్యకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం,**
**●పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,**

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
జనవరి 3, 2026:





బాలికా విద్యతో కుటుంబ, సమాజం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ రామచందర్, డి. సి. సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డ వంశీకృష్ణ, మాట్లాడుతూ బాలిక విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ మహిళలు చదువుకునేందుకు విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇల్లు బావుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్త తో కలిసి బాల్య వివాహాలు, సతీసహగమనం లాంటి దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు కృషి చేశారని, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మాలి ల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మాలీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎం.పి. లాడ్స్ నిధులనుండి సహకరిస్తానని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో 5 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని, మంచిర్యాల జిల్లాలో వందే భారత్ ట్రైన్ నిలుపుదల చేయడంతో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందని, తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెరిగిందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యపడుతుందని తెలిపారు. మహిళా విద్యతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భూమి ఉన్న వారికి భూమి, డబ్బు ఉన్న వారికి డబ్బు ఉంటుందని, కానీ చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఆదర్శంగా ఉండవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడే అధికారి లేడా ? అంటూ దళితుల ఆవేదన





**●ప్రభుత్వ కెనాల్ భూమి ఆక్రమణపై దళితుల ఆగ్రహం**
**●అధికారుల నిర్లక్ష్యంపై ఎల్కతుర్తి మండలంలో తీవ్ర అసంతృప్తి**
**●ఏ అధికారికి మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోవడం లేదు**
**●మండల తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదు**
**●ఎస్సారెస్పీ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదు**

ఎల్కతుర్తి, జనవరి 03 తెలుగు వెలుగు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్ల, దగ్గువారి పల్లె మధ్యలో ఉన్న టిబిఎం20 పరిధిలోని ప్రభుత్వ కెనాల్ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని, దళితులకు చెందిన పొలాలకు వెళ్లే మార్గాన్ని మూసివేశారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూమి సమీపంలో జెసిపితో కాల్వ తవ్వుతుండగా ఎందుకు తవ్వుతున్నారని సూరారం గ్రామానికి చెందిన బచ్చు శ్రీనివాసరావు తండ్రి రామారావు తల్లి, చేసుకుని జెసిపిని నిలిపివేశారని తెలిపారు.ఈ విషయంపై ఇప్పటికే 2023 లో గ్రీవెన్స్ సెల్ ద్వారా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. అలాగే గత నెల 17,12,2025 వ తేదీన మండల తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వాపోతున్నారు.దళిత సామాజిక వర్గానికి చెందిన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా, ఏ అధికారికి మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తహసిల్దార్ జోక్యం చేసుకొని అక్రమ ఆక్రమణలపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూమిని కాపాడి దళితుల పొలాలకు దారి కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సారెస్పీ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని, హైడ్రా చర్యలు పట్టణ ప్రాంతాలకు మాత్రమేనా? గ్రామాలకు వర్తించవా? ప్రభుత్వ భూమిని కాపాడే అధికారి లేడా? అంటూ దళితులు ప్రశ్నిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జూపాక ఎల్లయ్య, కామెర గాలిబు, కామెర దీపక్, జాజాల మొగిలి, గొల్లైన లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీ ఆకాంక్షశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,పోలీస్,మున్సిపల్ కమిషనర్లతో సమావేశం...

**●మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పున‘ పరిశీలన.. జిల్లా కలెక్టర్**
**●యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో**
**●మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలనిజిల్లా కలెక్టర్ అన్నారు.**



మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పున‘ పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.

శనివారం మినీ మీటింగ్ హాల్ లో కలెక్టర్, ఎస్పీ ఆకాంక్షశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,పోలీస్,మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు.

ఓటరు జాబితాలో ఏలాంటి తప్పులు లేకుండా నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉండాలని, అందువల్ల ఈ నెల 1 న మున్సిపల్ వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్లు, బి ఎల్ ఓలు, వార్డ్ ఆఫీసర్లు పున‘ పరిశీలన చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితా ఈసీఐ ఆదేశాలకు మేరకు తయారు చేయాలన్నారు.ఆయా వార్డుల వారిగా రూపొందించిన ఓటరు జాబితాలో ఓటర్ల వివరాలు ఇంటి నెంబర్ల ప్రకారం ఉన్నాయో లేదో చూడాలన్నారు. ఒక వార్డులోని కుటుంబ సభ్యులు అదే వార్డులో ఉండేలా చూడాలని, ఒక వార్డులో నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ ఓటర్లు లేకుండా చూడాలని, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గుర్తించిన రిటర్నింగ్ అధికారులు చురుకుగా, పూర్తి అవగాహనతో ఉండేవారిని ఎంపిక చేయాలని అన్నారు. ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితులలో సవరణకు అవకాశం లేదన్న విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన వెల్లడించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఎలక్షన్ పోలీస్ అధికారులు శాంతి భద్రతల విషయంలో షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ యస్.పి లక్ష్మీనారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ సి.ఐ. కరుణాకర్ కు పాస్టర్స్ ఫెలోషిప్ ఘన సన్మానం

**●ఉత్తమ సేవా పథకం లభించడం పట్ల హర్షం**
**●శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం: ఫాదర్ జి. నవీన్ కుమార్**

తెలుగు వెలుగు న్యూస్
హుజూరాబాద్ జనవరి 03



హుజూరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ.) కె. కరుణాకర్ లను రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ సేవా పథకం అందుకున్న సందర్భంగా, హుజురాబాద్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. సి.ఐ. సేవలను కొనియాడిన పాస్టర్లు:ఈ సందర్భంగా హెచ్ ఎం పి ఎఫ్ అధ్యక్షులు ఫాదర్ జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ.. హుజూరాబాద్ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో సి.ఐ. కరుణాకర్ చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. ముఖ్యంగా నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణ,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం,మహిళలు, పిల్లల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం,పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాల్లో ఆయన అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఆయన నిరంతర కృషిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ‘ఉత్తమ సేవా పథకం‘ అందించడం హుజురాబాద్ ప్రజలందరికీ గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ గౌరవం ఆయన బాధ్యతను మరింత పెంచుతుందని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు, దైవజనులు అధ్యక్షులు ఫాదర్ జి నవీన్ కుమార్ సెక్రటరీ రెవ యం ప్రకాష్ కోశాధికారి పాస్టర్ కే రాజు కే దేవదాస్ ఎం రాజ్ కుమార్ తిమోతి మార్కు పాల్గొని సి.ఐ.కె కరుణాకర్ పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం

**● గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ నియామకం**

తెలుగు వెలుగు హైదరాబాద్:



తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ ని రాష్ట్ర అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం సిద్ధాంతాలు, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరపున ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు.గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి రాష్ట్ర అధ్యక్షుడికి, ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సభ్యుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి జర్నలిస్టులకు అండగా నిలబడతానని ఆయన పేర్కొన్నారు.ఈ నియామక కార్యక్రమంలో సంఘానికి చెందిన పలువురు నాయకులు, సభ్యులు పాల్గొని ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ ని

## తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జన్నారం పోలీస్ సిబ్బంది

ఖానాపూర్ నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ జనవరి 03



జన్నారం మండలం లోనీ విధులు నిర్వహిస్తూ మృతి చెందిన హోంగార్డ్ రాములు కుటుంబానికి జన్నారం పోలీస్ స్టేషన్ సిబ్బంది 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు శనివారం రోజున అతని స్వస్థలానికి వెళ్లి ఎస్సై గొల్లపెల్లి అనుష చేతుల మీదుగా వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 3:**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ఆదేశాలమేరకు, మంచిర్యాల జిల్లా విద్యార్థి విభాగం, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లైబ్రరీలోని నిరుద్యోగులు, విద్యార్థులతో కీలక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి దిశానిర్దేశం చేయడం జరిగింది.సమావేశంలో విద్యార్థి విభాగం నాయకులు దీపక్ కుమార్, మహేష్ లు మాట్లాడుతూ..నిరుద్యోగం, విద్యా వ్యవస్థ పతనం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది యువత భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నోటిఫికేషన్లు ప్రకటించకుండా మాట తప్పడం ద్వారా యువతను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు





గాల్లో కలిసిపోయాయని, జాబ్ క్యాలెండర్ పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని, ఖాళీ పోస్టుల భర్తీకి స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా నాయకులు పాకాల దినకర్, శివతేజ లు మాట్లాడుతూ..నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం బహుజనుల రాజ్యాధికారమే అని స్పష్టంగా పేర్కొన్నారు. అధికారం కొద్దిమందికి కాకుండా బహుజనులకు దక్కినప్పుడే విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, విద్యార్థులతో కలిసి ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. త్వరలోనే తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ అధ్యక్షతన పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, మన రాజ్యాధికారం సాకారం అవుతుందని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు సిపతి సాయి కుమార్, జిల్లా నాయకులు , కార్యకర్తలు, నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమారం కోదండ రామాలయం అభివృద్ధికి విరాళం,,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం జనవరి 3:**
భీమారం మండల కేంద్రంలోని కోదండ రామాలయం అభివృద్ధికి ఆరెపల్లి సర్పంచ్ ఆకు దారి వీరయ్య పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు, కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, రాజేశ్వర్ రెడ్డి, దుర్గం రాజు, బండి శ్రీరాములు, సమ్మ గౌడ్, దస్రు నాయక్, కె. సత్యనారాయణ, మారినేని లక్ష్మణ్, పున్నం గౌడ్, సాయిని లక్ష్మీనారాయణ, బండి రాజం పాల్గొన్నారు35తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రిని పరిశీలించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితఅధికారులను అడిగి తెలుసుకుంటున్న అధ్యక్షురాలు జనవరి 3 తెలుగు



వెలుగు న్యూస్ తుంగతుర్తి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిని పరిశీలించి అభివృద్ధి కుంటుపడిందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు ఆసుపత్రులు మానవ సమాజానికి చాలా అవసరమని పేద బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యం నిమిత్తం ఈ ఆసుపత్రికి వచ్చి చూయించుకుంటారని దానిలో ఈ ప్రభుత్వం విఫలమైందని దీనిని వెంటనే త్వరగా నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదని తెలియ పరిచారు అధికారులను అడిగి తెలుసుకుని త్వరగా నిర్మాణం చేయించాలని సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో... తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్ జిల్లా నాయకులు వివిధ మండల నాయకులు సర్గం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# సదర్ మాట్ ప్రత్యేక కాలువ సాధనే ధ్యేయం ఖానాపూర్ నియోజకవర్గం

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 03**
కడం, ఖానాపూర్ మండలాల రైతులకు జీవనాధారమైన పాత సదర్ మాట్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సరిగా అందని పరిస్థితిలో, కొత్త సదర్ మాట్ పొన్కల్ నుండి పాత సదర్ మాట్ వరకు ప్రత్యేక కాలువ ఏర్పాటు చేయాలని కడం మండల రైతు నేత రాజేందర్ హపావత్ డిమాండ్ చేశారు. శనివారం కొండుకూర్, కొత్త మద్దిపడగ,పాత మద్దిపడగ,పెద్దూర్ కన్నాపూర్,కడం పెద్దూర్ తండా,బెల్లాల రైతులతో కలిసి పొన్కల్ సదర్ మాట్ ఆనకట్టను సందర్శించారు.తూములు లేవు,కాలువ లేదు అనే విషయాన్ని పరిశీలించి ఆవేదన వ్యక్తంచేశారు. ఆ ఆనకట్ట ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా నేపథ్యంలో చివరి ఆయకట్టు రైతులకు నిరంతరం సాగునీరు అందించడం కోసం ప్రత్యేక కాలువ నిర్మాణమే పరిష్కారమన్నారు. ఎమ్మెల్యే



స్పందించి, ప్రత్యేక కాలువ కోసం కృషి చేయాలని కోరారు.ఈ సందర్భనలో రైతు నాయకులు ముత్తన్న చిటెటి, రాజన్న,నాగారాజు,లసేట్టి శేఖర్,దశరత్, సదానందం, పల్లె సత్తన్న,వెంకన్న,శంకర్, సతీష్, శేఖర్, ముక్కెర శ్రీనివాస్,కన్నె గంగన్న, రమేష్, మల్లేష్,రాజ్ కుమార్, మహేష్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# స్త్రీ విముక్తిదాత సావిత్రిబాయి పూలే

**గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, తెలుగు వెలుగు న్యూస్ జనవరి 3,**
మహబూబాబాద్ పట్టణ శివారు ఎంపీపీఎస్ పతిపాక పాఠశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ సారథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ ప్రతిభ అధ్యక్షతన క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళల చైతన్యం



కోసం విద్య కోసం సామాజిక మార్పు కోసం మూఢనమ్మకాల మీద అసమానతల మీద భారతదేశంలో మొట్టమొదటిసారిగా మహిళలకు పాఠశాల ఏర్పాటు చేసి విద్యను అందించిన గొప్ప త్యాగశీలి సావిత్రిబాయి పూలే.బాల్య వివాహం, సతీసహగమనం, వితంతు పునారవివాహాల వ్యతిరేకంగా అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు చేసి మహిళల పక్షాన పోరాటం చేసిన విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే. పాఠశాల ప్రధాన



ఉపాధ్యాయురాలు ఏ ప్రతిభ, ఉపాధ్యాయురాలు ఝాన్సీ రాణి కి శాలువలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏ ప్రతిభ, ఉపాధ్యాయురాలు ఝాన్సీ రాణి, అంబాల కుమార్, గ్రామ మహిళలు లత, మమత, అరుంధతి, రమ్య, అనిత, మౌనిక, రమ విద్యార్థులు బాలబాలికలు పాల్గొన్నారు..

## డ్రగ్స్ కేసులో జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్



హైదరాబాద్: డ్రగ్స్ తీసుకుంటూ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి పోలీసులకు చిక్కారు. నార్సింగ్‌లో కొందరు డ్రగ్స్ తీసుకుంటున్నట్టు సమాచారం తెలుసుకున్న ఈగల్ టీమ్, నార్సింగి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. సుధీర్‌రెడ్డితో పాటు మరొకరికి డ్రగ్స్ పరీక్ష చేయగా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో సుధీర్‌రెడ్డిని అరెస్టు చేసి డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే,,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 3:**
భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని పోలంపల్లి సర్పంచ్ దర్శనాల ప్రమీల-రమేష్ అన్నారు, పోలంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సర్పంచ్ దర్శనాల ప్రమీల-రమేష్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలిక విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు, ఈ కార్యక్రమంలో పోలంపల్లి ఉప సర్పంచ్ కామెరా నరేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు





# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జనవరి 03**
తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల బాలుర కరీంనగర్‌లో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం కళాశాల లో జరిగిన జయంతి సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశం లో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు గా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారని కొనియాడారు. సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని, అభ్యుదయ వాది అని అన్నారు. కుల, మత బే దాలకు అతీతంగా సాంఘిక సేవా



చేసిన ప్రేమమూర్తి అని కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీకి హక్కులు లభిస్తాయని నమ్మి తన భర్త పూలే తో కలిసి విద్యాలయాలు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# తీగలకుంటపల్లిలో ముగ్గుల పోటీలు

**--విజేతలకు సర్పంచ్ స్వర్ణలత బహుమతుల ప్రధానం**

**తెలుగు వెలుగు న్యూస్ కోహెడ జనవరి 3:**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లో సంక్రాతి ముగ్గుల పోటీలు నిర్వహించగా, పలువురు మహిళలు పాల్గొని అందమైన రీతిలో ముగ్గులను వేశారు. సంక్రాంతి పండుగ వేడుకలకు సంబంధించిన ముగ్గులను వేసి మహిళలు ఆకట్టుకున్నారు. మహిళలు అత్యంత సుందరంగా వేసిన ముగ్గులలో ఉత్తమమైన వాటికి బహుమతులను అందజేశారు. గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేయగా,



పంచాయతీ కార్యదర్శి గౌతమ్ సిధార్థ ,ఎంపీపీస్ పాఠశాల ప్రధానా ఉపాధ్యాయురాలు త్రివేణి, వార్డ్ సభ్యులు దయ్యల స్వప్న, రేవోజు శంకర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, మహిళా సంఘశీ అధ్యక్షురాలు కొమ్మిడి శారద,శనిగరం పద్మ, ఇట్టిరెడ్డి రాణి, సునీత, ముగ్గుల పోటీలో పాల్గొనడానికి వచ్చిన మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన్ విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**పాఠశాల వ్యవస్థాపకులునడిపెల్లి ప్రభాకర్ రావు**

**ఎల్కతుర్తి జనవరి 03 తెలుగు వెలుగు**
ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోని విజ్ఞాన్ విద్యాలయంలో భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయు రాలు, స్త్రీ విద్యా పితామహి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపట్టారు.సావిత్రిబాయి పూలే మహిళల విద్యాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. నేటి నూతన యుగంలో ఆడపిల్లలు విద్యలో ముందుకు వెళ్లి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నడిపెల్లి ప్రభాకర్ రావు, సుధీర్ రావు, షెహనాజ్ రాసి, శ్వేత, అసిఫా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే,,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 3:**
భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని బెజ్జాల సర్పంచ్ వేముల స్రవంతి అన్నారు, బెజ్జాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సర్పంచ్ వేముల స్రవంతి, మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలిక విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు,



ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే అంతర్జాతీయ తొలి మహిళ ఉపాధ్యాయురాలు...

**ఆమె జీవితం దేశానికే ఆదర్శం తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు**

**జనవరి 3 తెలుగు వెలుగు న్యూస్**
తుంగతుర్తి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక సావిత్రిబాయి పూలే చౌరస్తా దగ్గర సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలను అవ హేళన లను ఎదుర్కొని అంతర్జాతీయ మహిళా



ఉపాధ్యాయురాలుగా ఎదగడం ఆదర్శ ప్రాయమని తెలియజేశారు ఆమె పెట్టిన బిక్ష ఈరోజు ప్రతి ఒక్క ఆడబిడ్డ చదువుతూ వివిధ రంగాలలో గొప్ప గొప్ప లక్ష్యాలను నెరవేర్చి ఎంతోమందికి ఆదర్శం అవుతున్నారని తెలియజేశారు దానికి కారణం సావిత్రిబాయి పూలే నని కొనియాడారు ఈ కార్యక్రమంలో... టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ మండల నాయకులు గోపగాని రమేష్ అప్పుల నాగమల్లు గోపగాని వెంకన్న బొంకూరి మల్లేష్ బొజ్జ సాయికిరణ్ మల్లికార్జున్ గుంటూరు సాయి నల్లబెల్లి వెంకన్న అన్నబోయిన సురేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఆదర్శం - తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 3, 2026:





భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మహిళ సాధికారత, బాల్య వివాహాలు, సతీసహగమనం దురాచారాల నిర్మూలనకు కృషి చేశారని, సమాజ అభివృద్ధికి బాలిక విద్య ఆవశ్యకతను తెలియజేశారని తెలిపారు. బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బాలిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి విద్యను అభ్యసించేలా చైతన్య పరచాలని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూను అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన 10 మంది మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి,





**●మంచిర్యా ల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

(ఐఏఎస్),తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 3, 2026:

ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “విద్యా ప్రాముఖ్యతను చాటి చెప్పిన క్రాంతికారి సావిత్రిబాయి పూలే“

**●చదువుల తల్లి, రచయిత సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఘనంగా నిర్వహించారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు జనవరి 3





మహబూబాబాద్ జిల్లా లో కార్యక్రమానికి ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షత వహించగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదార్ గౌడ్, బానోతు భీమ్లా నాయక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మైస శ్రీనివాస్, డాక్టర్ చింతా రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. సమాజంలో ఉన్న అసమానతల పైన పోరాడిన, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే , విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పి స్త్రీల కొరకు పాఠశాలలను నెలకొల్పి ,ఆధిపత్య కులాల అవమానాలను, దాడులను, అవహేళన లను, తట్టుకుంటూ మహిళలకు విద్యను అందించారని కొనియాడ జ్యోతిబాపూలే సాంగత్యంలో చైతన్యవంతురాలి గా విద్యను నేర్చుకుని తను నేర్చుకున్న విద్యను, జ్ఞానాన్ని సమాజానికి అందజేయాలని సంకల్పంతో పనిచేశారని అన్నారు. సమాజంలో ఉన్న అస్పృశ్యత పైన ,స్త్రీల సమస్యల పైన, సతి దురాచారాల పైన పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి అని, విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యా పైన మక్కువ పెంచుకొని, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, చక్కని జీవితాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా 25 మంది మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బాలికలు సావిత్రిబాయి వేషధారణ తో పాల్గొనగా పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డిపి గణేష్, బామ్సెఫ్ రాష్ట్ర నాయకులు బానోతు వీరన్న, బోడ లక్ష్మణ్ తో పాటుగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి అవార్డు గ్రహీత మని సాయి వర్మను అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు

తెలుగు వెలుగు న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జనవరి 03)



వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన యువకుడు మని సాయి వర్మను జగిత్యాల ఎమ్మెల్యే,డా సంజయ్ కుమార్ శనివారం అభినందించారు. నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగపల్లి మల్లేశం-భాగ్య దంపతుల కుమారుడైన మని సాయి వర్మ జవీ= కాలేజీలో బీటెక్ పూర్తి చేశారు. చదువుకున్న రోజుల్లో నేషనల్ సర్వీస్ స్కీమ్ (చీూూ) స్వచ్ఛంద సంస్థలో చేరి, సమాజ సేవలో చేసిన అద్భుత కృషికి గుర్తింపుగా.. గత కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా, అవార్డు గ్రహీత మని సాయి వర్మ శనివారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారిని హైదరాబాద్ లోని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ మని సాయి వర్మను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. యువత మని సాయి వర్మను స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్రానికి మరెన్నో అవార్డులు తేవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అంతేకాక, రాష్ట్రపతి అవార్డు అందుకున్న మని సాయి వర్మకు మరింత ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు.

# 37 మంది సైబర్ బాధితులకు 7,36,000 రిఫండ్ ఆర్డర్ కాపీలు అందజేసిన నేరేడ్మెట్ పోలీసులు

మేడ్చల్ మల్కాజిగిరి, 03 జనవరి, తెలుగు వెలుగు న్యూస్...





నేరేడుమెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ మోసాలకు గురైన 37 మంది బాధితులకు మొత్తం 7,36,000 (ఏడు లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు)ను కోర్టు ద్వారా ప్రాసెస్ చేసి, రిఫండ్ ఆర్డర్ కాపీలను శనివారం బాధితులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానాస్పద కాల్స్, లింక్స్, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఇతరులతో పంచుకోరాదని సూచించారు. అనుకోకుండా సైబర్ ఫ్రాడ్‌కు గురైనట్లయితే వెంటనే గోల్డెన్ అవర్లో చర్యలు తీసుకోవడం ద్వారా పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయడం ద్వారా, ఇఇఇ.ఎఎవతీఎతీఅఎవ.ద్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా,లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని పోలీసులు సూచించారు.బాధితులకు రిఫండ్ జరగడంలో కీలక పాత్ర పోషించిన సైబర్ స్టాఫ్ కానిస్టేబుల్ కాంతయ్యని, ఉమెన్ పీసీ సుప్నారెడ్డిని పోలీసులు ఈ సందర్భంగా అభినందించారు.

# మహిళా లోకానికే ఆదర్శం సావిత్రీబాయి పూలే

**●తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

తెలుగు వెలుగు న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( 03 జనవరి )



మహిళా లోకానికే సావిత్రీబాయి పూలే ఆదర్శమని తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఉపాద్యాయులకు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తేవడమే కాకుండా గొప్ప రచయిత, సంఘ సంస్కర్త, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మాతృమూర్తి సావిత్రీబాయి పూలే అని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు. స్త్రీ అభ్యుదయవాది, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వీరవనిత సావిత్రీబాయి పూలే పోరాట స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాజీ కౌన్సిలర్ మేక పద్మావతీ పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలికి ఘన నివాళి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 3




మహబూబాబాద్ జిల్లా లో భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ“సావిత్రిబాయి పూలే కేవలం ఒక ఉపాధ్యాయురాలు మాత్రమే కాదనీ,స్త్రీ విద్య మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన ధీరవనిత అని అన్నారు.19వ శతాబ్దంలో సమాజంలో అనేక ఆంక్షలు ఉన్నప్పటికీ,వాటన్నింటినీ ఎదుర్కొని బాలికల కోసం పాఠశాలలను స్థాపించిన ఆమె ధైర్యం నేటి తరానికి ఆదర్శమని“ పేర్కొన్నారు. ఇంకా మాట్లాడుతూ 19వ శతాబ్దంలో విద్య కొన్ని వర్గాల వారికే పరిమితమైన పరిస్థితి.స్త్రీ విద్య అంటే చులకనగా మాట్లాడే రోజులు.స్త్రీలు కేవలం పెళ్లి, పిల్లలు,వంటకు మాత్రమే పరిమితం కావాలని ఆంక్షలు విధించే ఆ కాలంలో, సావిత్రిబాయి పూలే,తన భర్త మహాత్మా జ్యోతిబాపూలే సహకారంతో చదువుకోవడమే కాకుండా,పాఠశాలలు స్థాపించి ఒక ఉపాధ్యాయురాలిగా ఎంతోమంది విద్యార్థులకు విద్యనందించి,వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది,వారి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు అని ఆమెను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,గోదాల అనిత,జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్,మహ-బాద్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఘనపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి,సీరోలు మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్,జిల్లా కౌన్సిలర్ సజ్జనము వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఒక పేరు కాదు ఒక విప్లవం కుమ్మరి రాజు ప్రజాపతి

మేడ్చల్ మల్కాజిగిరి: 03 జనవరి తెలుగు వెలుగు న్యూస్,



సావిత్రిబాయి పూలే అంటే ఒక పేరు కాదు ఒక విప్లవం అని కుమ్మరి రాజు ప్రజాపతి అన్నారు .సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్‌నగర్ చౌరస్తాలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ, చదువు ద్వారా సమాజాన్ని మార్చొచ్చని నిరూపించిన తొలి మహిళా విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. అడ్డంకులు, అవమానాలు, నిరసనల మధ్య కూడా ఆమె చదువు జ్యోతిని ఆర్పనివ్వలేదని గుర్తు చేశారు.“చదువు అంటే డిగ్రీ కాదుడ ధైర్యం, ఆలోచన, సమానత్వం” అని ఆమె జీవితం చెబుతోందన్నారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ అధ్యక్షుడు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, డా. సుధాకర్, శ్రీనివాస్ చారి, లయన్ హనుమంతరావు, రెడ్డిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

మేడ్చల్ మల్కాజిగిరి: 03 జనవరి తెలుగు వెలుగు న్యూస్:



చదువుల తల్లి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్‌నగర్ చౌరస్తాలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి బహుజన కులాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళల విద్య, సామాజిక సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వగ్గు చంద్రశేఖర్ రావు, పూలపల్లి సుందర్ యాదవ్, జీడి నవీన్ గౌడ్, హరికృష్ణ యాదవ్, సత్యనారాయణ, శంకర్, మస్తాన్, రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
గురువారం జనవరి 1 2026

## సావిత్రిబాయి పూలే కు నివాళు లర్పించిన బిజెపి నాయకులు



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 3**
మహిళా విముక్తి ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి అన్నారు.
సావిత్రిబాయి పూలే జయంతిసందర్భంగా శాతవాహన యూనివర్సిటీ చౌక్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు .
ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ కటకంలోకేష్, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి శానగొండ శ్రీనివాస్, పీచర విష్ణు ప్రసాదరావు, ఉప్పరపల్లి శ్రీనివాస్, నాగసముద్రం ప్రవీణ్, పొన్నాలరాము, గోదారి నరేష్, వినీత్, గొల్ల రాజు, చంద్రగిరి వేణు పాల్గొన్నారు

## పిడిజేకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజకు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం శనివారం శాలువాతో సన్మానించి, 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, ఆనందోత్సవాల మధ్య జీవితం గడపాలని కోరారు. అదేవిధంగా వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, కోళ్ల శ్రీనివాస్,గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, సాగరం శ్రీధర్, తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత, పావని తదితరులున్నారు.

## శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) డిపో నుండి శనివారం శబరిమల యాత్రకు ప్రత్యేక బస్సు బయలుదేరింది. డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ యాత్రను ప్రారంభించారు. అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక బస్సు ఐదు రోజుల పాటు కేరళలోని శబరిమల క్షేత్రానికి ప్రయాణించనుంది. ఈ యాత్ర గురుస్వాములైన రాచర్ల శ్రీనివాస్, నుగూరి మహేష్, నాగుల శ్రీనివాస్ గౌడ్, కండక్టర్ గురుస్వామి ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే ఆర్టీసీ లక్ష్యమని తెలిపారు. క్షేమంగా వెళ్లి రాజన్న ఆశీస్సులతో, అయ్యప్ప దర్శనం చేసుకుని రావాలని స్వాములకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై ప్రజలకు పోస్టర్లతో అవగాహన



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణా సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం లో భాగంగా శనివారం వేములవాడ రూరల్ పోలీసులు పోస్టర్లతో గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ రాజశేఖర్ మండలంలోని వట్టెంల, ఫాజుల్ నగర్, తూర్కాషినగర్, నమిలిగుండుపల్లి, నూకలమర్రి, చెక్కపల్లి, ఎదురుగట్ల గ్రామాలోని వ్యాపార సంస్థలు, బస్టాండ్ కూడళ్ళు, పాఠశాలలు,షాపింగ్ మాల్స్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సైబర్ క్రైం నివారణపై పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ, ఏపీకే ఫైల్స్ స్కామ్ ప్రస్తుతం అధికంగా జరుగుతుందని ఎవరు కూడా ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దని, ఆన్లైన్ మోసాలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ దుర్వినియోగం వంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## వేములవాడను కమ్ముకున్న పొగ మంచు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా పొగ మంచు కమ్మేస్తుంది.
తెల్లవారుజాము నుండే పొగ మంచు నిండిపోవడంతో వాహనదారులకు, ఉదయం వాకింగ్ చేసే పాదాచారులకు ఇబ్బంది ఎదురవుతుంది. శనివారం వేములవాడ ను పొగ మంచు కమ్మడంతో వాహనదారులు తమ వాహనాలకు లైట్లు వేసుకొని ప్రయాణం చేశారు. ఎదురుగా వచ్చే వెహికల్స్ కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# లంచం ఇస్తేనే రిజిస్ట్రేషన్.. లేకపోతే బెదిరింపులు!

**– మీడియా ముందే దౌర్జన్యం – తిమ్మాపూర్ సబ్ రిజిస్ట్రార్ అవినీతి బండారం!**

**తెలుగు వెలుగు ప్రతినిధి**
**కరీంనగర్ జిల్లా ఎ తిమ్మాపూర్**
**– 15 రోజులుగా రైతును తిప్పుతూ లంచం డిమాండ్**
**– "డబ్బులు ఇస్తేనే పని.. లేదంటే వెళ్లిపో" అంటూ బహిరంగ హెచ్చరిక**
**– "నీకు దిక్కున్నచోట చెప్పుకో" అంటూ అధికార అహంకారం**
**– వీడియోలు తీశావని తప్పుడు కేసుల బెదిరింపులు**
**– మీడియా, ప్రజల సమక్షంలోనే దౌర్జన్యం**
**– డాక్యుమెంట్ రైటర్ల ద్వారా కమిషన్ లంచాల దందా**
**– గతంలోనూ ఆరోపణలు – మళ్లీ అదే అవినీతి ఆట**
**– తక్షణ సస్పెన్షన్ కోరుతూ గ్రామం మొత్తం భగ్గుమంటోంది**







తిమ్మాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇప్పుడు అవినీతికి అడ్డాగా మారిందా?
ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ నిరంజన్ తీరు చూస్తే అవినీతి రాజ్యమేలుతోందన్న ఆరోపణలు నిజమనేలా కనిపిస్తున్నాయి. లంచం ఇవ్వనిదే రిజిస్ట్రేషన్ జరగదని, అది కూడా మీడియా ప్రతినిధుల ముందే బహిరంగంగా చెప్పడం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.
తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రైతు కాసాడి కొమురయ్య తనకు చెందిన 2800 గజాల భూమి, ఇంటి రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయ చుట్టూ 15 రోజులుగా తిరుగుతున్నా ఫలితం శూన్యం. సుమారు 40 ఏళ్లుగా కబ్జా, పట్టా ఆధారాలతో నివసిస్తున్న భూమికే రిజిస్ట్రేషన్ చేయకుండా, అనవసర కారణాలు చూపుతూ చివరకు లంచం ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు.
ఈరోజు "రిజిస్ట్రేషన్ చేస్తా" అని పిలిపించి, కార్యాలయానికి వెళ్లగానే అసలు ముఖం చూపిన సబ్ రిజిస్ట్రార్ నిరంజన్,
"డబ్బులు ఇస్తేనే పని.. లేకపోతే లీవ్ పెడతా"
"నీకు దిక్కున్నచోట చెప్పుకో"
అంటూ అధికార అహంకారంతో మాట్లాడినట్లు బాధితుడు వాపోయారు.
లంచం ఇవ్వనని తేల్చి చెప్పగానే మాటల దాడి, బెదిరింపులు మొదలయ్యాయని తెలిపారు. వీడియోలు తీస్తున్నారని గమనించిన వెంటనే "నీ మీద తప్పుడు కేసులు పెడతా" అంటూ బహిరంగ హెచ్చరికలు ఇచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నీ మీడియా, ప్రజలు, సాక్షుల సమక్షంలోనే జరగడం మరింత తీవ్రతను పెంచింది.
ఇక అసలు అవినీతి గుట్టు బయటపడిందంటున్నారు గ్రామస్తులు. తిమ్మాపూర్ సబ్ రిజిస్ట్రార్ నిరంజన్, అటెండర్ రాంబాబు కలిసి డాక్యుమెంట్ రైటర్ల ద్వారా రైతుల నుంచి కమిషన్ లంచాలు వసూలు చేస్తూ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.
"డాక్యుమెంట్లు పూర్తిగా సరిగ్గా ఉన్నా కమిషన్ ఇవ్వాలి.. లేకపోతే రిజిస్ట్రేషన్ ఉండదు" అనే విధానం అమలు చేస్తున్నారని మండిపడుతున్నారు.
ఇతర గ్రామాల వారికి మాత్రం ఇళ్ల నంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేసి, తన విషయంలో మాత్రమే నిరాకరించడం స్పష్టమైన వివక్ష, అవినీతి కాదా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే పోలీసులకు, అవినీతి నిరోధక శాఖకు అధికారిక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద కూడా దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు.
గతంలోనూ ఇతనిపై సస్పెన్షన్ కేసులు ఉన్నాయని, అయినా మళ్లీ విధుల్లోకి వచ్చి అదే లంచాల సంస్కృతిని కొనసాగిస్తున్నాడని పలువురు రిజిస్ట్రేషన్ బాధితులు ఆరోపిస్తున్నారు.
"ఇలాంటి అధికారిని ఇంకా పదవిలో ఉంచడం ప్రజలపై దౌర్జన్యానికి దారి తీస్తుంది" అంటూ గ్రామం మొత్తం భగ్గుమంటోంది.
? తిమ్మాపూర్ సబ్ రిజిస్ట్రార్ నిరంజన్ను తక్షణమే సస్పెండ్ చేయాలి.. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలి.. బాధిత రైతుకు, కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలి
అంటూ గ్రామ ప్రజలు, బాధితులు ఏకగళంగా డిమాండ్ చేస్తున్నారు.
తిమ్మాపూర్లో ఈ అవినీతి పేలుడు.. జిల్లా రాజకీయ, అధికార వర్గాల్లో ప్రకంపనలు రేపుతోంది!

# నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్!



**న్యూస్ ప్రతినిధి జగిత్యాల జిల్లా: జనవరి03**
ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఉదయం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు
రూ. 35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో భక్తుల వసతి కోసం 96గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కల్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు.
ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తానని పవన్ అన్నారు.
గతంలో దర్శనానికి వచ్చిన పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుప తి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు.
గిరి ప్రదక్షిణ అంశాన్ని నా దృష్టికి తెచ్చారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు సహాయం చేస్తామని పవన్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కల్యాణ్ కృతజతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఉండాలని పవన్ పేర్కొన్నారు.

# కాలుష్యంతో నిండిపోయిన రామగుండం

**– కాలుష్య రహిత పరిశ్రమలకు కృషి చేస్తానని హామీ**
**– బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి**
**– కిడ్నీ వ్యాధిబాధితునికి ఆపన్న హస్తం**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 03:**
రామగుండం నియోజకవర్గం 32వ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్లో రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయి డయాలసిస్ చికిత్స తీసుకుంటున్న చంద్రగిరి శశి ప్రసాద్ వైద్య ఖర్చుల నిమిత్తం కష్టంగా ఉందని వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాళ్ల హరీష్ రెడ్డిని సాయం చేయాల్సిందిగా కోరారు. విషయం తెలుసుకున్న హరీష్ రెడ్డి శశి ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని ఆయన ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు, ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఉన్న కాలుష్యం వల్ల ఎంతో మంది ప్రజలు క్యాన్సర్, అదేవిధంగా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారని భవిష్యత్తులో ఇలా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు, రామగుండంలో కాలుష్య రహిత పరిశ్రమలు రాడానికి కృషి చేస్తానని, అదేవిధంగా కాలుష్యం మూలంగా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడ్డ కుటుంబాలకు తప్పకుండా భవిష్యత్తులో అండగా నిలుస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డితో పాటు 32(ఓల్డ్)వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్, ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాముతో పాటు, సభ్యుదు యుగేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ సురేష్, అనిల్, రాజుల తోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# శిక్షణ అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రదానం







**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 03:**
సింగరేణి రామగుండం ఏరియా -1 ఆధ్వర్యంలో తిలక్ నగర్ లో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారాఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంలో సింగరేణి సంస్థ అర్జీ.1 ఏరియా ఆధ్వర్యంలో యువతీ యువకులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ 30 మంది, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ 30మందికి 45 రోజుల పాటు వృత్తి శిక్షణ పూర్తి అయింది. వ్యాల్డిక్టరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్.జి.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. అర్.జి.1 ఏరియా జిఎం మాట్లాడుతూ సింగరేణి ద్వార నిరుద్యోగ యువతీ, యువతులకు ఎన్నో రకాల వృత్తి శిక్షణ తరగతులను అందిస్తున్నామని, తద్వారా అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాది లబిస్తుందని జిఎం తెలిపారు. ఇందులో భాగంగా శనివారం స్కిల్డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంలో సింగరేణి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ 45 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడున్న పోటి ప్రపంపంచం లో మీరు నేర్చుకున్న కోర్సుల ద్వారా అనేక ఉద్యోగ, ఉపాది అవకాశాలు పొందాలని జిఎం కోరారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు.జియం కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, దశరథం డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ఎంఎస్ఎంఇ, మస్తాన్ ఖాన్ ఎన్.జి.ఓ మరియు ఏరియా ఇంజనీర్ కే.రామ్మోహన్, వి.టి.సి మేనేజర్ పి.మాధవ రెడ్డి, మురళి కృష్ణ - యస్.డి.సి ఇంచార్జ్, సీనియర్ పిఒ లు శ్రావణ్ కుమార్, సిబ్బంది శేషు, రవీందర్రెడ్డి, ట్రేనర్స్ శ్రీనివాస్, హజిమలన్ ఖాన్, టేక్నిషియన్ యాకుబ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల డ్రామాలు మొదలుపెట్టిన ఎంఐఎం పార్టీ.

**- బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీ పర్వేజ్.**

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 3**
కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం ఎన్నికల కోసం కుమ్మక్కయ్యాయి.కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి దే కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల కోసం ఎంఐఎం డ్రామాలు మొదలుపెట్టిందని , కార్పొరేషన్ ఎన్నికల కోసంకాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం ఎన్నికల కోసం కుమ్మక్కయ్యాయనీబిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీ పర్వేజ్ ఆరోపించారు. శనివారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చెందిందంటే కేంద్ర ప్రభుత్వం నిధులతోనని, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తెచ్చిన నిధులతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమైందన్నారు మైనారిటీ డివిజన్ల అభివృద్ధి కూడా బండి సంజయ్ కుమార్ తెచ్చిన నిధులతోనే జరిగిందనే విషయాన్ని మైనార్టీ సమాజం గ్రహించాలన్నారు. కరీంనగర్ రూపురేఖలు మార్చిన ఘనత కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి , పార్లమెంట్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందన్నారు. కరీంనగర్ పట్టణంలోని మైనార్టీలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో లబ్ది జరిగిందని., సుకన్య యోజన స్ట్రీట్ వెండర్స్ లోన్స్ ,పీఎంఈజీబీ లోన్స్ , ఉజ్వల యోజన



ఇంకా చాలా వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలతో మైనార్టీలకు ఎంతో మేలు జరిగిందన్నారు.ఎన్నికలు రాగానే కొత్త బిచ్చగాళ్లకు పండుగ అన్నట్టు కరీంనగర్లోని కొన్ని రాజకీయ పార్టీల పరిస్థితి ఉందని ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ లు మళ్ళీ మైనార్టీలను మోసం చేయడానికి, మరోసారి ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి కుట్రలు చేస్తున్నాయన్నారు. మైనార్టీలను అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆ మూడు పార్టీలకు లేదని , ఆ మూడు పార్టీలు మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. ఎంఐఎం పార్టీకి ఎన్నికలు వచ్చినప్పుడే మైనార్టీ సమాజం గుర్తుకు వస్తుందని, ఆ తర్వాత వారి కష్టాలను బాధలను. ఏ నాడు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎంఐఎం ఎప్పుడూ తన రాజకీయ స్వలాభం కోసమే పాకులాడుతుందని, గతంలో టిఆర్ఎస్ తోటి పొత్తు ఉండి మైనార్టీలను మోసం చేసిందని , నేడు కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని అదేవిధంగా మైనార్టీలను మళ్లీ మోసం చేసే ఆలోచన చేస్తుందన్నారు. మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తున్న ఎంఐఎం పార్టీకి జరగబోయే ఎన్నికల్లో మైనార్టీ సమాజం తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కుల మతాలకతీతంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని , ముఖ్యంగా మైనార్టీ సమాజ అభివృద్ధి సంక్షేమం బిజెపితోనే సాధ్యమైందనే విషయాన్ని మైనార్టీ సమాజం గ్రహించాలన్నారు. మైనార్టీ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న బిజెపికి మైనార్టీలంతా అండగా నిలిచి, జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి దోహదపడాలని ఆయన కోరారు . బిజెపి అభ్యర్థుల గెలుపుతో మైనార్టీ డివిజన్లో అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగురుతుందని, బల్దియా మేయర్ పీఠం కూడా బిజెపి దేనని ఆయన జోస్యం చెప్పారు.

# డ్రా ద్వారా బిడ్‌ల కేటాయింపు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 03:**
ఆర్జీ 1 ప్రాంతంలోని ఓసిపిలు/ డిపార్ట్మెంట్లలో ఉపయోగించడానికి యూనిట్ రేటు విధానంలో అద్దె ప్రాతిపదికన వాహనాలను నడపడానికి ఎంక్వయిరీ నెం.R1125O%0062, తేదీ: 28.07.2025 ఈ ఎంక్వయిరీ కోసం అమ్ముడైన 678 దరఖాస్తులలో 674




దరఖాస్తులు స్వీకరించారు. శనివారం ఆర్.జి 1 జి.యం కార్యాలయ సమావేశ హాల్ నందు 8 వాహనాలకు కాంట్రాక్ట్ ఇవ్వడానికి 08 మంది బిడ్డర్లను, 16 మంది స్టాండ్ బై బిడ్డర్లను ఎంపిక చేయడానికి డ్రా నిర్వహించారు. డ్రా ద్వారా ఎంపిక చేయబడిన మొత్తం 24 బిడ్‌లను సాంకేతిక మూల్యాంకనం కోసం పంపుతారు. సాంకేతిక మూల్యాంకనంలో అర్హత సాధించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్ల్ లుగా నిర్ధారించబడతారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ ఈ సురేష్ కుమార్, డీజిఎం ఫైనాన్స్ యస్.ధనలక్ష్మి భాయ్, ఏజిఎం ఈ అండ్ ఎం కే.రామ్మోహన్ రావు, ఎస్ఓటూ జిఎం కే.చంద్రశేఖర్, ఇతర సిబ్బంది కాంట్రాక్టర్లు మరియు సెక్యూరిటి సిబ్బంది, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటాం..

**- 50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలి**
**- సీఎంను కోరిన రామగుండం శాసనసభ్యులురాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 03:**
రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే శనివారం మర్యాద



పూర్వకంగా కలిసి విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందించారు. ప్రధానంగా విశ్వబ్రాహ్మణులకు 50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. అలాగే పుస్తె- మట్టలు తయారీ విషయంలో కేవలం వారికే అవకాశం ఇవ్వాలన్నారు. జువెల్లరీ షాపులలో వీటిని అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వబ్రాహ్మణులు ప్రధానంగా సూక్ష్మ పరంగా(కంటిచూపు) పనులు నిర్వహిస్తారన్నారు. అందుకే కేవలం వీరి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ పరంగా ఉపాధి, భద్రతా కల్పించాలని సీఎంను కోరారు. ఆయన వెంట పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, దానం నాగేందర్ తదితరులు ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలకు సేవా రూపంలో ఘన నివాళి

**- మామిడాలపల్లి బడిబాటలో అమ్మ ఫౌండేషన్ సంచలనం**

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 3**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామం శుక్రవారం ఉదయం సేవా స్ఫూర్తితో మార్మోగింది. మహిళా విద్యకు అంకితమైన మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతి, యువ సామాజిక సేవకుడు బండారి సందీప్ జన్మదినంను పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అరటి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీలోని పాఠశాల, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మల్లారెడ్డిపల్లి పాఠశాలలలో చిన్నారులు, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తూ సేవా భావాన్ని ప్రజలకు చాటారు. బడుల్లో విద్యార్థుల సందడి, చిన్నారుల ఆనందం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తెచ్చింది.
సావిత్రిబాయి పూలే ఆశయాలు ప్రతి బడిలో ప్రతిధ్వనించాలి
విద్యే మహిళల నిజమైన ఆయుధం %−% అమ్మ ఫౌండేషన్ పిలుపు





ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ%ొ% సావిత్రిబాయి పూలే సమాజంలో మహిళలపై ఉన్న వివక్షను ఎదుర్కొని, చదువును ఆయుధంగా మలిచి మహిళలకు వెలుగుల బాట వేసిన ధైర్యశాలినిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అవమానాలు, అడ్డంకులు, దాడులను సైతం లెక్కచేయకుండా మహిళల చదువు కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని కొనియాడారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను గ్రామ స్థాయిలో అమలు చేయడమే అమ్మ ఫౌండేషన్ లక్ష్యమని స్పష్టం చేశారు.
ఫ్లాష్%ొ%
**సేవే జన్మదిన శుభాకాంక్ష %−% బండారి సందీప్ ఆదర్శం**
బండారి సందీప్ జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమంగా నిర్వహించడం యువతకు ఆదర్శమని పలువురు ప్రశంసించారు. పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం ద్వారా ఆరోగ్యంపై అవగాహనతో పాటు సేవా విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బండారి సందీప్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దాచేపల్లి సత్యనారాయణ, ఫౌండేషన్ సభ్యులు గోనెల సాయిచరణ్, గోనెల చందు, గంధం సుమన్, పూదరి రాజేష్, బాణాల శ్రావణ్ పాల్గొన్నారు. అలాగే మామిడాలపల్లి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వనజ, శ్యామల, వేణుగోపాల్, మహేందర్, శర్మ సరోజన, వెంకటేశ్వర్లు, హాజీరాబీ, అంజలి, రాజేశ్వరి, చంద్రశేఖర్, సంపత్, అనిల్, పద్మావతి, శ్రీవాణితో పాటు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 5న బీ.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత సమావేశం

**- కార్పోరేషన్ పై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 03:**
రామగుండం నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. రామగుండం కార్పోరేషన్ ఎన్నికల నేపథ్యంలో కార్పోరేషన్ పరిధిలో బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని



డివిజన్ వారిగా సమన్వకమిటిలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. రెండు సంవత్సరాల కాలంగా రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పేరిట చేస్తున్న విధ్వంసం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలు నేరవెర్చకుండా ప్రజలను మోసాలను చేసిన విధానాలను ప్రతి ఇంటికి తీసుకువేళ్లేలా పార్టీ శ్రేణులను సమయత్తం చేయడం జరుగుతుందని పెర్కోన్నారు. ఇటివల జరిగిన గ్రామపంచాయతి ఎన్నికల్లో గెలుపోందిన సర్పంచ్ లను వార్డు మెంబర్లకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందని రామగుండం నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

# జమ్మికుంట మున్సిపాలిటీపై కాషాయం జెండా తప్పదని సవాల్

**- పాలక పార్టీలపై ఘాటు విమర్శలతో బీజేపీ శంఖారావం**
**- మాటల పాలనకు చరమగీతం**
**- నిధుల్లేని అభివృద్ధి మోసం**
**- కాంగ్రెస్%−%టీఆర్ఎస్ వైఫల్యాలపై బీజేపీ ఫైర్ బ్రాండ్ దాడి**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 3**
జమ్మికుంట పట్టణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని బీజేపీ పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశం పాలక పార్టీలకు గట్టి హెచ్చరికగా మారింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఒకే స్వరంతో %−% జమ్మికుంట మున్సిపాలిటీపై కాషాయం జెండా ఎగరవేయడం ఖాయం అని నినదించారు.
ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.
రాష్ట్రంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ ప్రభుత్వాలు జమ్మికుంటకు చేసింది శూన్యమని ధ్వజమెత్తారు. అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేసి, ఫోటోలకు పరిమితమైన పాలన సాగించారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రహదారులు, మౌలిక



సదుపాయాలు, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. అయినా వాటిని తమ ఖాతాలో వేసుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.

హామీల వర్షం %−% పనుల కరవు
పాలకుల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
జమ్మికుంట పట్టణంలో నెలకొన్న సమస్యలపై పాలకులు కనీస శ్రద్ధ చూపలేదని ఆకుల రాజేందర్ ధ్వజమెత్తారు. తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాకపోయినా పాలకులు ఎన్నికల వేళ మాత్రమే కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల సహనాన్ని పరీక్షించే పాలనకు రాబోయే ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.

**వర్గ రాజకీయాలకు బీజేపీలో చోటు లేదు**
టికెట్ల పేరుతో మోసం చేసే వారిపై హెచ్చరిక
జిల్లా, పట్టణ పార్టీ అధ్యక్షుల అనుమతి లేకుండా వర్గాల పేరుతో, టికెట్ల పేరుతో హామీలు ఇచ్చే నాయకులను నమ్మి మోసపోవద్దని ఆకుల రాజేందర్ కార్యకర్తలకు ఘాటుగా హెచ్చరించారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ శ్రేణులను గందరగోళంలోకి నెట్టే ప్రయత్నాలను బీజేపీ సహించదని స్పష్టం చేశారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకే కౌన్సిలర్‌గా అవకాశం ఉంటుందని తేల్చిచెప్పారు.

ఓటరు జాబితాలే ఎన్నికల ఆయుధం
బూత్ స్థాయిలో యుద్ధం చేయాలి
రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయిలో కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాల్లో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి, నిర్ణీత గడువు లోపల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఓటర్ని కలిసే బాధ్యత బీజేపీ కార్యకర్తలదేనని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, మురికి మహేష్, ఇటుకాల స్వరూప, నిరుపమా రాణి, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, మెరుపురి రాజు, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, తూడి రవిచందర్, ఆవాంచ వెంకటేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్తో పాటు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే తన 17 ఏళ్ల వయస్సులోనే బాలికల కొరకు ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేశారని, తన భర్త జ్యోతిరావు పూలే





సహకారంతో ఆమె చదువుకోవడమే కాకుండా బాలికల చదువు కోసం పోరాటం చేశారని స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసి, దేశంలోనే తొలిబాలికల పాఠశాల ప్రారంభించి, బాల్య వివాహాలపై అలు పెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం జనవరి 3న అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బన్నాజి, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్, సభ్యులు వొద్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్, అన్నం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోండి

**- డిప్యూటీ తహసిల్దార్ కు జర్నలిస్టుల వినతి**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వార్తా సేకరణ కోసం వెళ్ళిన జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడిన



ఇసుక వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం వేములవాడ పట్టణానికి చెందిన పలువురు జర్నలిస్టులు డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ పట్టణంలోని మూలవాగులో చెక్ డ్యామ్ కు అత్యంత సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తీస్తున్నట్లు తమ దృష్టికి రాగా అక్కడికి వెళ్లి వార్త సేకరణ చేస్తుండగా కొంతమంది ఇసుక వ్యాపారులు తమ వద్దకు వచ్చి దురుసుగా ప్రవర్తిస్తూ, బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. ఇదే విషయంపై అక్కడే విధులు నిర్వర్తిస్తున్న రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

## చైనా మాంజా వినియోగం నిషిద్ధం..వాడినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవు

**-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**
**-పలుచోట్ల అధికారుల దాడులు**





**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** ప్రజల ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించిన ఘటనలు చోటు చేసుకున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పలుచోట్ల చైనా మాంజా నిల్వలపై దాడులు నిర్వహించి, నిషేధిత చైనా మాంజాను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి చైనా మాంజాను వాడినా లేదా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండేలా ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుండి ప్రాణ భద్రతకు సహకరించాలని సూచించారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా వినియోగించినట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో సావిత్రిబాయి పూలేకు నివాళులు



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 3** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు అక్కం శివరాణి ఆద్వర్యంలో శాతవాహన యునివర్సిటీ వద్ద ఉన్న సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి వారు చేసిన సేవలను స్మరించు కోవడం జరిగింది.

ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే ఆకాలంలోనే మహిళల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకురాలని, సమాజంలో మహిళల పట్ల అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన సావిత్రీబాయి పూలే,
భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళలకు విద్య అందించాలని సంకల్పంతో పెత్తందారి వ్యవస్థతో పోరాడిన వీరవనిత సావిత్రీబాయి పూలే అని అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకు పోతున్నారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.
తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి మాట్లాడుతూ మహిళలలో ఈ మాత్రం చైతన్యం వచ్చింది అంటే దానికి కారణం సావిత్రీబాయి పూలేనే అని మహిళలు విద్యా అభ్యాసం కోసం వారు చేసిన కృషి వల్లనే ఈరోజు మహిళలలో ప్రశ్నించే తత్వం వచ్చిందని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, ఆదివాసీ విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, గాలిపల్లి రత్నాకర్ చారి, పిన్నింటి సంగీత రెడ్డి, యువజన నాయకుడు హస్నాబాద్ రాజ్ కుమార్, జంగ అపర్ణ సాగర్, పోతన రూప, బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో కార్మికుల అరెస్టు, విడుదల



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** హైదరాబాద్ ఆటో జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో శనివారం తెల్లవారుజాము నుండే వేములవాడ ఆటో కార్మికులను, నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ముఖ్యంగా బిఆర్ఎస్ మద్దతుదారులైన ఆటో యూనియన్ నాయకులు మహమ్మద్ అంజాద్ పాషా, సయ్యద్ ఉమర్, సుంకపాక దేవరాజు, ఎండీ వకీల్, గుడిసె వాసు, షేక్ రఫీక్ తదితరులను పోలీసులు వారి ఇళ్ల వద్దే అదుపులోకి తీసుకుని వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడంపై ఆటో కార్మిక నాయకులు మండిపడ్డారు. అనంతరం ఆటో కార్మికులను పోలీసులు విడుదల చేశారు.

## పోటీచేయడం అలవాటు చేసుకోవాలి

**- గెలుపోటములు సహజమైనవని గుర్తించాలి**
**- కార్యకర్తలతో భేటీలో పవన్ కళ్యాణ్**

జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపు,ఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని తెలిపారు. వ్యక్తిగతంగా ఎవ్వరూ తనకు శత్రువులు కాదని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్, తమ పోరాటం వ్యక్తులపై కాదని, పాలసీ ప్రకారమే జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే తాము రాజకీయాల్లో పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని అన్నారు. చివరగా వంద మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్న పవన్ కళ్యాణ్, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

# బ్యాంకుల్లో భద్రతపై ఖని సీఐ తనిఖీలు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 03:** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన ఎస్బీఐ బ్యాంక్, న్యూ అశోక్ థియేటర్ పక్కన యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్డీఎఫ్సీ బ్యాంక్,రమేష్ నగర్ లోని యూనియన్ బ్యాంక్ లలో, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్, ఇండియన్ బ్యాంక్ అలహాబాద్ బ్యాంక్ మార్కండేయ కాలనీ, గాయత్రి బ్యాంక్ లక్ష్మీ నగర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లక్ష్మీ నగర్, ఎటిఎం సెంటర్ లను గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ఐ అనూష, క్రైమ్ పార్టీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు. నేరా నియంత్రణ ముందస్తు చర్యలలో భాగంగా బ్యాంక్, ఎటిఎం సెంటర్లలో అలారం పనిచేసేలా చూడాలని, అదేవిధంగా హై రిజల్యూషన్ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ అవి పని చేస్తున్నాయా లేదా తప్పనిసరిగా చెక్ చేయాలనీ సూచించి అందులో రికార్డు అయినా దృశ్యాలు, ఫోటో లు చెక్ చేయడం జరిగింది. ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాలు వలన నిందితులను గుర్తించడానికి, అనుమానాస్పద వ్యక్తులు బ్యాంకు ఏటీఎం పరిసరాల్లో తిరిగినా కూడా గుర్తించే అవకాశం ఉంటుందని సీఐ బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బ్యాంక్ కు వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ సూచించారు.

## తనుగుల గ్రామంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు

**- చీకటి కాలంలో వెలుగురేఖ**
**- ఆడబిడ్డల చదువుకు ప్రాణం పోసిన మహానీయురాలు**
**- సావిత్రిబాయి పూలేకు తనుగుల గ్రామం ఘన నివాళి**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 3**
జమ్మికుంట మండలం తనుగుల గ్రామ పంచాయితీ ఆవరణ సావిత్రిబాయి పూలే ఆశయాలతో మార్మోగింది. మహిళా విద్య, సామాజిక సమానత్వానికి బాటలు వేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలను గ్రామ సర్పంచ్ జక్కె కిరణ్ గౌడ్ అధ్యక్షతన పాలకవర్గం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.
మహిళలకు సమాన హక్కులు %-% సమ న్యాయం
సావిత్రిబాయి పూలే జయంతి నిజమైన పండుగ
ఈ సందర్భంగా సర్పంచ్ జక్కె కిరణ్ గౌడ్ మాట్లాడుతూ%ొ% మహిళలకు సమాన హక్కులు, సమ న్యాయం కోసం జీవితాంతం పోరాడిన రోజు సావిత్రిబాయి పూలే జయంతి అని అన్నారు. చదువు లేకుండా సమాజం ముందుకు సాగదని నిరూపించిన మహానీయురాలికి నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళా విద్య ద్వారానే నిజమైన సామాజిక మార్పు సాధ్యమని స్పష్టం చేశారు.

**ముఖ్య అతిథిగా వీరస్వామి గౌడ్**
చరిత్రను గుర్తు చేసిన ఘాటు ప్రసంగం
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్, మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కె వీరస్వామి గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ొ%
ఆడపిల్లలకు చదువు వద్దని సమాజం నిషేధించిన కాలంలో తానే చదువుకొని, తానే ఉపాధ్యాయురాలిగా మారి బాలికలకు చదువు చెప్పిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహారాష్ట్రలోని పూణే పట్టణంలో 19 బాలికల పాఠశాలలు స్థాపించి వందలాది మంది బాలికలకు విద్యను అందించిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. చదువు అనే ఆయుధంతో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ఆమె జీవితం ఒక మహా ఉద్యమమని పేర్కొన్నారు.
జననం నుంచి త్యాగం వరకు స్పూర్తిదాయక జీవితం
1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే సామాజిక సేవ చేస్తూనే పూణే పట్టణంలో ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తూ 1897 మార్చి 10న ప్రాణాలు విడిచారని గుర్తు చేశారు. అలాంటి మహానీయురాలి గురించి ఎంత చెప్పినా తక్కువేనని, ఆమె ఆశయాలను కొనసాగించిన రోజే ఆమెకు నిజమైన ఘన నివాళి అని వీరస్వామి గౌడ్ పేర్కొన్నారు.

గ్రామ పాలకవర్గం, మహిళలు, ఉద్యోగులు ఐక్యంగా పాల్గొనడం విశేషం
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబాల స్వప్న రజనీకాంత్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు పైడిపల్లి వెంకటేష్, కీర్తన కుమారస్వామి, దాసరి రామకృష్ణ, వాసాల రాజు, తాళ్లపెల్లి రాములు గౌడ్, జక్కె చిరంజీవి, జక్కె ప్రణయ్, దోనికల అనిల్ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు అంబటి పద్మ, జైద సువర్ణ, ఆశా వర్కర్ గోల్లేని దీపిక తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## శేరిలింగంపల్లి బీసీ భవన్‌లో యాదవ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి జనవరి 3**
యాదవుల ఐక్యతకు నాంది %-% సేవా కార్యక్రమాలకు మరింత ఊపిరి ఐక్యతే శక్తి %-% సేవే లక్ష్యం యాదవ సంఘం అడుగులు సమాజానికి దారి
శేరిలింగంపల్లి బీసీ భవన్‌లో కెపిహెచ్బి యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బేరి రామచందర్ యాదవ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి యాదవ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% కెపిహెచ్బి యాదవ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు నాగరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య యాదవ్, ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, వార్డు మెంబర్ రమణ యాదవ్, శంకరయ్య యాదవ్, గిరి యాదవ్ తదితరుల సహకారంతో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

కార్తీకమాస వనభోజనాల నుంచి సేవా బాట వరకు
యాదవ సంఘం సామాజిక బాధ్యత
కార్తీకమాసంలో యాదవుల వనభోజనాలు నిర్వహించడం, పేద యాదవ కుటుంబాలకు చేయూతనివ్వడం, విద్యా పరంగా, ఉద్యోగ పరంగా, వైద్య పరంగా సహాయం అందించడం వంటి కార్యక్రమాలను ప్రతి ఏటా చేపడుతున్నామని పేర్కొన్నారు. యాదవ సంఘం క్యాలెండర్‌ను పెద్ద ఎత్తున పంపిణీ చేయడం ద్వారా యాదవుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

విద్య %-% ఉద్యోగం %-% రాజకీయాల్లో ముందుండాలి
యాదవుల భవిష్యత్తుకు స్పష్టమైన దిశ
యాదవులు అన్ని రంగాల్లో ముందుండాలని, ముఖ్యంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బలంగా ఎదగాలని యాదవ సంఘం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని, సంఘటితంగా ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ హరికృష్ణ చారి, రాష్ట్ర కార్యదర్శి మారుతి ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు సతీష్ కుమార్ చారి, శేరిలింగంపల్లి కన్వీనర్ కొత్త మహేష్ ముదిరాజ్, యాదవ సంఘం, బీసీ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత అక్రమ హౌస్ అరెస్ట్

**- ప్రజాస్వామ్యంపై దాడులు తగవు %-% తీవ్ర ఆగ్రహం**
**- ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం**
**- ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం**
**- ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలు**





**తెలుగు వెలుగు ప్రతినిధి**
శనివారం ఉదయం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మరబోయిన రవి యాదవ్ను పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి, అనంతరం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ప్రజా సమస్యలపై పోరాడే నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన అసహనాన్ని బయటపెడుతోందని విమర్శించారు.
ఏడ్డింగ్%ొ%
ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఉండటం నేరమా?
ఆటో డ్రైవర్లకు అండగా నిలవడం తప్పా?
ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఉండటం నేరమా అని బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఆటో డ్రైవర్ల సమస్యలపై మాట్లాడితే అరెస్టులా? కార్మికుల హక్కుల కోసం నిలబడితే పోలీసు కేసులా? అంటూ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. ప్రజల సమస్యలపై గొంతు విప్పడమే ప్రతిపక్షాల నేరంగా మారిందా అని ప్రశ్నించారు.
ఫ్లాష్%ొ%
ఎన్నికల హామీలు గుర్తు చేయడమే తప్పా?
ప్రతిపక్ష పాత్రను ప్రభుత్వం మరిచిందా?
ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తు చేయడం ప్రతిపక్షాల బాధ్యత కాదా అని నిలదీశారు. అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో యూనియన్ నాయకులను అరెస్టు చేయడం పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఇది ప్రజా ఉద్యమాలను అణిచివేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు.
ఏడ్డింగ్%ొ%
ప్రజల గొంతు నొక్కే పాలన
భయపెట్టే రాజకీయాలకు బీఆర్ఎస్ లొంగదు
ఇలాంటి అరెస్టులతో ప్రజల గొంతును నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భయభ్రాంతులకు గురిచేసి ప్రజా ఉద్యమాలను ఆపాలనే ఆలోచనలకు బీఆర్ఎస్ ఎప్పటికీ లొంగదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, కార్మికుల హక్కుల కోసం తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456